వీలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వెలుబడుతున్న
ప్రజా స్వేచ్ఛ
PRAJA SWECHA
రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక
తెలుగు మాసపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన ప్రతి మండలం నుండి విలేఖరులు కావలెను
ఆసక్తి గలవారు సంప్రదించండి
+91 9381910611 , 7989289492

www.prajaswecha.com

# ప్రజా స్వేచ్ఛ

PRAJA SWECHA

రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక



హైదరాబాద్ | సంచిక : 17 | సంపుటి : 2 | ఎడిటర్ : తరిగొప్పుల లక్ష్మి మహేందర్ ప్రజాపతి | ఆగష్టు 2025 | పేజీలు : 08 | వెల : రూ 10/-






## ఇందిరమ్మ ఇళ్ల పై రాష్ట్ర ప్రభుత్వం


# సంచలన నిర్ణయం.

## వారందరికీ ఇందిరమ్మ ఇళ్లు రద్దు!

హైదరాబాద్ -ప్రజా స్వేచ్ఛ

తెలంగాణ ప్రభుత్వం పేదవారి సొంతింటి కలను సాకారం చేయడానికి ప్రారంభించిన ఇందిరమ్మ ఇళ్ల పథకం అందరికీ తెలిసిందే..! తొలి విడతలో ప్రతి నియోజకవర్గం నుంచి 3,500 మందికి ఇందిరమ్మ ఇళ్లను కేటాయించారు. ప్రస్తుతం ఈ ఇళ్లన్నీ నిర్మాణ దశలో ఉన్నాయి. వచ్చే ఆగస్టు 15 నాటికి పెద్ద ఎత్తున ఇళ్ల నిర్మాణం పూర్తిచేసి, ఒకేసారి భారీ స్థాయిలో గృహప్రవేశం కార్యక్రమాన్ని నిర్వహించేందుకు అధికారులు సన్నద్ధతలో ఉన్నారు. అయితే తాజాగా ఇందిరమ్మ ఇళ్ల పథకానికి సంబంధించి ఒక కీలక అప్‌డేట్ వెలుగులోకి వచ్చింది. హౌసింగ్ వెరిఫికేషన్ అధికారులు చేపట్టిన తనిఖీల్లో 1,950 మంది అనర్హులు ఈ పథకం ద్వారా ఇళ్లు పొందినట్లు గుర్తించారు. దీంతో అధికారుల నిర్ణయంపై చర్యలు తీసుకుంటూ, వారి ఇళ్లను రద్దు చేశారు. మరోవైపు శాఖపరమైన చర్యలకు సిద్ధమవుతున్నారు అధికారులు. ప్రభుత్వం అర్హులకే ఇళ్లు అందించాలనే ఉద్దేశంతో పక్కగా చర్యలు తీసుకుంటున్నా.. కొన్ని గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శుల నిర్లక్ష్యంతో అనర్హులకూ ఈ పథకం కింద ఇళ్లు మంజూరయ్యాయి. వారు అప్‌లోడ్ చేసిన ఫొటోల ఆధారంగా, ముందుగానే బేస్‌మెంట్ వరకు నిర్మాణం చేసిన వారికి కూడా అప్రూవల్స్ లభించాయి. ఈ విషయంపై హౌసింగ్ కార్పొరేషన్ ఎండీ గౌతమ్ సీరియస్‌గా తీసుకున్నారు. బేస్‌మెంట్ పూర్తయిన తరువాత తొలి విడతలో రూ. లక్ష చెల్లించే సమయంలో ఈ అనర్హులను గుర్తించినట్లు ఎండీ గౌతమ్ తెలిపారు. వెంటనే వీరికి మంజూరు చేసిన ఇళ్లను రద్దు చేసి, వారి స్థానంలో కొత్త లబ్ధిదారులను ఎంపిక చేయాలని జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేశామని ఆయన చెప్పారు. అంతేకాక, దీనికి బాధ్యులైన పంచాయతీ సెక్రటరీలను సస్పెండ్ చేసినట్లు వెల్లడించారుమొదటి విడతలో సొంత భూమి ఉండి, ఇల్లు లేని వారికి మాత్రమే ఇందిరమ్మ ఇళ్లను కేటాయిస్తున్నామని గౌతమ్ స్పష్టం చేశారు. కానీ తనిఖీల్లో బయటపడిన 1,950 మంది గతంలోనే ఇంటి నిర్మాణం ప్రారంభించి బేస్‌మెంట్ వరకూ నిర్మించారని పేర్కొన్నారు. అధికారుల తనిఖీల ప్రకారం, పథకం కింద దశల వారీగా అనేక స్థాయిల్లో పరిశీలన, అనంతరం కలెక్టర్ ఆమోదం ద్వారా లబ్ధిదారులకు బిల్లులు చెల్లించడం జరుగుతుందని హౌసింగ్ కార్పొరేషన్ ఎండీ గౌతమ్ తెలిపారు. అయినప్పటికీ కొన్ని చోట్ల గల అలసత్వం వల్ల అనర్హులకు కూడా ఇళ్లు మంజూరయ్యాయని వివరించారు. ఈ అంశంపై అధికారులు తగిన చర్యలు తీసుకుంటూ, పథకం నిజమైన అర్హుల చేతికి చేరేలా చర్యలు ముమ్మరం చేశారు.





తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు
తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు
రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

వీలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వేలుబడుతున్న
ప్రజా స్వేచ్ఛ
PRAJA SWECHA
రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక
తెలుగు మాసపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన ప్రతి మండలం నుండి విలేఖరులు కావలెను
ఆసక్తి గలవారు సంప్రదించండి
+91 9381910611 , 7989289492

www.prajaswecha.com
# ప్రజా స్వేచ్ఛ
PRAJA SWECHA
రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక




హైదరాబాద్ | సంచిక : 17 | సంపుటి : 2 | ఎడిటర్ : తరిగొప్పుల లక్ష్మి మహేందర్ ప్రజాపతి | ఆగష్టు 2025 | పేజీలు : 08 | వెల : రూ 10/-




## మరోసారి సుంకాలతో విరుచుకుపడిన ట్రంప్..

- 70కిపైగా దేశాలపై పెరిగిన టారీఫ్‌లు

వాషింగ్టన్ --ప్రజా స్వేచ్ఛ
ప్రపంచ దేశాలపై సుంకాలతో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి విరుచుకుపడ్డారు. 70కిపైగా దేశాలపై ఉన్న పరస్పర సుంకాలను 10 శాతం నుంచి 41 శాతం వరకు పెంచారు. ఈ మేరకు కార్యనిర్వాహక ఉత్తర్వులపై సంతకాలు చేశారు. కెనడాపై ఇప్పటివరకు 25 శాతంగా ఉన్న టారీఫ్‌లను 35 శాతానికి పెంచారు. ఇక భారత్‌పై 25 సుంకాలు విధిస్తున్నట్లు ఇప్పటికే ప్రకటించిన ట్రంప్.. అత్యధికంగా సిరియాపై 41 శాతం సుంకాలు విధించారు. వాణిజ్య ఒప్పందం నేపథ్యంలో యూరోపియన్ యూనియన్‌కు సుంకాల విషయంలో కొంత వెసులుబాటు కల్పించారు. 15 శాతం కంటే ఎక్కువ సుంకాల రేట్లు ఉన్న వస్తువులకు కొత్త టారీఫ్‌ల నుంచి -మిగతా 3 లో



### సమస్యలపై పోరాటంలో కమ్యూనిస్టులది
# అగ్రభాగం



- అధికారంలో ఉన్నవారిని దించడంలోనూ ముందుంటారు
- వంటకంలో ఉప్పు లాంటి వారు...వారు లేకుంటే రాజకీయాలు లేవు
- దిగజారుతున్న జర్నలిజం విలువలు...సోషల్ డియా పేరుతో అరాచకాలు
- నవ తెలంగాణ దశమ వార్షికోత్సవంలో సిఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్, --ప్రజా స్వేచ్ఛ
ప్రజాసమస్యలపైపోరాటంలో కమ్యూనిస్టులు ఎప్పుడూ ముందుంటారని, వారిది రాజీలేనిపోరాటమని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. అధికారంలోకి తేవడానికి కమ్యూనిస్టులు ఉపయోగపడతారో లేదో విశ్లేషించలేను కానీ, అధికారంలో ఉన్నవారిని దించడానికి మాత్రం పనికొస్తారని ముఖ్యమంత్రి అన్నారు. హైదరాబాద్ బాగ్‌లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన నవ తెలంగాణ దశమ వార్షికోత్సవ కార్యక్రమంలో సీఎం పాల్గొన్నారు. తప్పు చేసేవాళ్లను గద్దె -మిగతా 3 లో



## ఉపరాష్ట్రపతి ఎన్నికకు షెడ్యూల్ విడుదల

- 7న ఎన్నికల సంఘం నోటిఫికేషన్ జారీ
- నామినేషన్లు దాఖలుకు ఆగస్టు 21 చివరితేదీ
- సెప్టెంబర్ 9న ఎన్నిక...అదేరోజు ఫలితం ప్రకటన

న్యూఢిల్లీ, --ప్రజా స్వేచ్ఛ
: జగదీప్ ధన్‌ఖడ్ రాజీనామాతో ఖాళీగా ఉన్న ఉపరాష్ట్రపతి పదవికి ఎన్నికల సంఘం కసరత్తు మొదలు పెట్టింది. ఈ క్రమంలో నూతన ఉప రాష్ట్రపతి ఎన్నిక కోసం శుక్రవారం షెడ్యూల్ విడుదలైంది. సెప్టెంబర్ 9న ఆ ఎన్నిక జరగనుందని కేంద్ర ఎన్నికల సంఘం వెల్లడించింది. జగదీప్ ధన్‌ఖడ్ తన పదవికి అనూహ్యంగా రాజీనామా చేయడంతో ఈ పక్రియ అనివార్యమైంది. పార్లమెంటు- వర్షాకాల సమావేశాలు ప్రారంభమైన తొలిరోజే ధన్‌ఖడ్ తన పదవిని వీడారు. ఈ నేపథ్యంలో ఎన్నిక షెడ్యూల్ విడుదలైంది.
-మిగతా 3 లో



## మా దగ్గర ఆటంబాంబు లాంటి ఆధారాలున్నాయి..

- ఈసీ పై విపక్షనేత రాహుల్ గాంధీ విమర్శలు

న్యూఢిల్లీ, --ప్రజా స్వేచ్ఛ
భారత ఎన్నికల సంఘం పై లోక్‌సభ లో ప్రతిపక్ష నాయకుడు, కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ మరోసారి విరుచుకుపడ్డారు. బీజేపీ కోసం ఎన్నికల సంఘం ఓట్ల చోరీకి పాల్పడుతోందని ఆరోపించారు. ఆ విషయాన్ని రుజువు చేసేందుకు తమవద్ద అణుబాంబు లాంటి ఆధారాలున్నాయని చెప్పారు.బీహార్ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఆ రాష్ట్రంలో ఈసీ ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ చేపట్టింది. దానికి సంబంధించి ఇవాళ ముసాయిదా ఓటరు జాబితాను విడుదల చేసింది. అయితే ఈ సవరణను ముందు నుంచీ వ్యతిరేకిస్తున్న రాహుల్ గాంధీ మరోసారి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రస్థాయి నుంచి ఓట్ల చౌర్యం జరుగుతోందని తాము ఎప్పటినుంచో అనుమానిస్తున్నామన్నారు.మధ్యప్రదేశ్, మహారాష్ట్రతోపాటు లోక్‌సభ ఎన్నికల్లోనూ
-మిగతా 3 లో

## తెలంగాణలో రేషన్ కార్డుల పండుగ

### ఒక్కో నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మల ఇళ్లు

- వీటిపై బీఆర్ఎస్ నేతలో చర్చకు సిద్ధం
- మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడి



హైదరాబాద్,-ప్రజా స్వేచ్ఛ
తెలంగాణలో ఇప్పుడు రేషన్ కార్డుల పండుగ జరుగుతోందని మంత్రి పొన్నం ప్రభాకర్ వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఒక్కొక్క నియోజకవర్గానికి 3,500 డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు, ఉచిత బస్సులు, సన్న బియ్యం, 200 యూనిట్ల ఉచిత కరెంట్, 60 వేల ఉద్యోగాలు ఇచ్చామని సంతోషం వ్యక్తం చేశారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోనూ 3,500 ఇళ్లు
-మిగతా 3 లో




## జాతీయ ఉత్తమ చలనచిత్ర అవార్డుల ప్రకటన

- ఉత్తమ చిత్రంగా '12 త్ ఫెయిల్'కి అవార్డు
- ఉత్తమ నటులుగా షారుక్ ఖాన్, విక్రాంత్ మస్సే
- ఉత్తమ నటిగా రాణీ ముఖర్జీ
- ఉత్తమ తెలుగు చిత్రంగా భగవంత్ కేసరి
- బలగం పాటకు ఉత్తమ గేయరచయిత అవార్డు

న్యూఢిల్లీ, -ప్రజా స్వేచ్ఛ
2023 సంవత్సరానికి సంబంధించిన 71వ జాతీయ చలన చిత్ర అవార్డులను కేంద్రం ప్రకటించింది. ఈ అవార్డుల జ్యూరీ కమిటీ- శుక్రవారం కేంద్ర సమాచారం, ప్రసార శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌కు నివేదికను అందజేసింది. మొత్తం 15 విభాగాల్లో అవార్డులను జ్యూరీ ఈ సందర్భంగా ప్రకటించింది. ఇక జాతీయ ఉత్తమ చిత్రంగా '12 త్ ఫెయిల్'కు అవార్డు దక్కింది. జాతీయ ఉత్తమ నటుడి అవార్డును ఇద్దరు నటులు పంచుకోవడం విశేషం. షారుక్ ఖాన్ (జవాన్), విక్రాంత్ మస్సే (12క్లాస్ ఫెయిల్)లు ఉత్తమ నటుడి అవార్డుకు ఎంపికయ్యారు. ఉత్తమ నటిగా రాణీ ముఖర్జీ (మిస్సెస్ ఛటర్జీ మిగతా 3 లో

## రష్యాతో చమురు బేరం కొనసాగుతుంది



- భారత్ తన వాణిజ్య అవసరాల మేరకు నడుచుకుంటుంది
- ట్రంప్ వ్యాఖ్యల నేపథ్యంలో విదేశాంగ ప్రతినిధి స్పష్టీకరణ

న్యూఢిల్లీ, --ప్రజా స్వేచ్ఛ
భారత్‌పై 25 శాతం దిగుమతి సుంకాలు విధించడంతో పాటు- రష్యా నుంచి చమురు దిగుమతి చేసుకోవడంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన వ్యాఖ్యలపై భారత్ ఆచితూచి స్పందించింది. ఆ రెండు దేశాలు పతనమైన ఆర్థిక వ్యవస్థలంటూ ట్రంప్ చేసిన వ్యాఖ్యలపై చెప్పడానికి -మిగతా 3 లో

### మోసం, దగా, నయవంచనకు
## మరో పేరు కాంగ్రెస్

- అటు ప్రజలను, ఇటు న్యాయస్థానాలను మోసం అంతరించి పోయాయని అనుకున్న రాబందులు కాంగ్రెస్
- నేతల రూపంలో తెలంగాణ ప్రజలను పీక్కుతింటున్నారు



హైదరాబాద్ -ప్రజా స్వేచ్ఛ
కాంగ్రెస్ అంటేనే మోసం, దగా, నయవంచన అన్న నిజం ఫార్మా సిటీ భూముల వ్యవహారంతో మరోసారి తెలిసిందన్నారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. అధికారంలోకి వస్తే ఫార్మా సిటీని రద్దుచేసి భూములను తిరిగి ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం, ఇతర అవసరాలకు వాటిని మళ్లించడం అత్యంత నీచమైన చర్య అని మండిపడ్డారు. అధికారం ఉందన్న -మిగతా 3 లో




## సీఎం రేవంత్‌కు కాళేశ్వరం నివేదిక

- అందచేసిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

హైదరాబాద్ -ప్రజా స్వేచ్ఛ
తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి కి కాళేశ్వరం కమిషన్ నివేదిక అందింది. శుక్రవారం దీనిని రాష్ట్ర నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి స్వయంగా అందజేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు పై జస్టిస్ పీసీ ఘోష్ న్యాయ విచారణ చేపట్టిన సంగతి తెలిసిందే. సంబంధిత నివేదికను గురువారం నీటిపారుదల శాఖ ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జాకు ఆయన అందజేశారు. శుక్రవారం ఆ నివేదిక సీఎంకు చేరింది. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌తో డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, సీఎస్ రామకృష్ణారావు భేటీ- అయ్యారు. కాళేశ్వరం కమిషన్ నివేదికపై వీరంతా చర్చించారు.
-మిగతా 3 లో

# సాగునీటి జలాలపై అవగాహన తెచ్చుకోండి

- బనకచర్లపై ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే ఎలా
- ఇదేమీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కాదని గుర్తుంచుకో
- నదీజలాల కేటాయింపులు తెలిసి మాట్లాడాలి
- కాళేశ్వరంను అడ్డుకోవడానికి చంద్రబాబు లేఖలు రాసారు
- లోకేశ్ వ్యాఖ్యలపై మండిపడ్డ బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు



హైదరాబాద్,--ప్రజా స్వేచ్ఛ
సాగునీటి జలాల్లో నారా లోకేశ్‌కు అవగాహనం లోపం ఉందని, ఆయన యంగ్‌స్టర్.. భవిష్యత్‌ను చెడగొట్టుకుంటున్నారని, అవగాహన లేకుండా మాట్లాడి ప్రజల ముందు అభాసుపాలు కావద్దని, ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్‌పై బిఆర్ఎస్ నేత, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు నిప్పులు చెరిగారు. ఇది ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కాదు.. పొక్కలు కొట్టేందుకు అని నారా లోకేశ్‌కు హరీశ్‌రావు వార్నింగ్ ఇచ్చారు. బనకచర్ల ప్రాజెక్టుపై -మిగతా 3 లో

# అమెరికాపై చైనా ఫైర్

## 'ఆ పని మీరు చేస్తే ఒప్పు.. మేం చేస్తే తప్పా?

**న్యూఢిల్లీ -ప్రజా స్వేచ్ఛ**
అమెరికా తీరుపై, ఆ దేశ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీరుపై చైనా ఆగ్రహం వ్యక్తంచేసింది. రష్యా తో వాణిజ్యం చేయొద్దంటూ అమెరికా ప్రపంచ దేశాలను హెచ్చరించడంపై తీవ్రంగా మండిపడింది. తమ హెచ్చరికలను పెడచెవిన పెడితే భారీగా ఆంక్షలు విధిస్తామని ట్రంప్ పదేపదే హెచ్చరికలు జారీ చేస్తుండటంపై అసహనం వ్యక్తంచేసింది.అమెరికా దుర్నీతిని చైనా ఎండగట్టింది. మిగతా దేశాల సంగతి పక్కన పెడితే.. రష్యాతో అమెరికానే భారీగా వాణిజ్య కార్యకలాపాలు కొనసాగిస్తోందని ఆరోపించింది. ఈరోజు వరకు కూడా రష్యాతో అమెరికా వాణిజ్యం కొనసాగుతోందని తెలిపింది. 'రష్యాతో ఇతరులు వాణిజ్యం చేస్తే తప్పు, మీరు చేస్తే ఒప్పా' అని



అమెరికాను ఐక్యరాజ్య సమితిలో చైనా శాశ్వత ప్రతినిధి గెంగ్ షువాంగ్ నిలదీశారు.కాగా రష్యా నుంచి చమురు కొనుగోలు చేసే దేశాలపై భారీ మొత్తంలో టారిఫ్‌లు విధిస్తామని డొనాల్డ్ ట్రంప్ ఇటీవల ప్రపంచ దేశాలను హెచ్చరించారు. ఈ హెచ్చరికలపై గెంగ్ షువాంగ్ స్పందిస్తూ.. మిగతా దేశాల కంటే అమెరికానే ఎక్కువగా రష్యాతో వ్యాపారం చేస్తోందన్నారు. ఉక్రెయిన్‌కు కానీ, రష్యాకు కానీ తాము ఆయుధాలు సరఫరా చేయడంలేదని, అంతర్జాతీయ చట్టాలకు లోబడి వాణిజ్యం మాత్రమే చేస్తున్నామని తెలిపారు.భద్రతా మండలిలో చైనాపై అమెరికా ప్రతినిధి చేసిన ఆరోపణలను గెంగ్ షువాంగ్ తోసిపుచ్చారు. రష్యా, ఉక్రెయిన్‌తో తమ వాణిజ్య కార్యకలాపాలు అంతర్జాతీయ చట్టాలకు లోబడే ఉన్నాయని, ఎలాంటి ఉల్లంఘనలు జరగలేదని తెలిపారు. ఇతరులపై నిందలు వేయడం మానుకోవాలని అమెరికాకు హితవు పలికారు. అదేవిధంగా ఉక్రెయిన్ సంక్షోభానికి ముగింపు పలకడానికి ఇదే సరైన సమయమని, అందుకు కృషి చేయాలని ట్రంప్‌కు సూచించారు.

# బీహార్‌లో ఎస్ఐఆర్‌పై ప్రత్యేక చర్చ జరపాలి

**-ప్రతిపక్షాల డిమాండ్ ... ఆందోళన**
**-ఉభయ సభలు సోమవారానికి వాయిదా**

**న్యూఢిల్లీ --ప్రజా స్వేచ్ఛ**
బీహార్‌లో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియపై ప్రత్యేక చర్చ జరపాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేస్తూనేఉన్నాయి. అయితే చర్చకు కేంద్ర ప్రభుత్వం ససేమిరా అనడంతో గత పది రోజులుగా పార్లమెంట్ ఉభయ సభలు ప్రతిపక్షాల ఆందోళనతో తుడిచిపెట్టుకుపోతున్నాయి. శుక్రవారం కూడా పార్లమెంట్ ఉభయ సభల కార్యకలాపాలు ఏమీ జరగకుండానే ఉభయ సభలు నిమిషాల్లో సోమవారానికి వాయిదా పడ్డాయి. లోక్‌సభను స్పీకర్ ఓం బిర్లా ప్రారంభిస్తూ ప్రశ్నోత్తరాలు నిర్వహించేందుకు సిద్ధపడ్డారు. ప్రతిపక్ష పార్టీల సభ్యులు ప్లకార్డులు పట్టుకుని వెల్‌లోకి దూసుకెళ్లి ఆందోళన చేపట్టారు. ఎస్ఐఆర్‌పై చర్చించాల్సిందేనని పట్టుపట్టారు. ప్రతిపక్షాలతో సభలో తీవ్ర గందరగోళం నెలకొంది. వెంటనే సభను మధ్యాహ్నం 2 గంటలకు వాయిదా




వేస్తున్నట్టు స్పీకర్ ఓం బిర్లా ప్రకటించారు. తిరిగి ప్రారంభమైన సభలో వివిధ అంశాలపై చర్చించాలని ప్రతిపక్ష సభ్యులు ఇచ్చిన వాయిదా తీర్మాన నోటీసులను తిరస్కరించారు. దీంతో ప్రతిపక్ష సభ్యులు ఎస్ఐఆర్‌పై చర్చకు డిమాండ్ చేస్తూ ఆందోళన కొనసాగించారు. వెంటనే సభను సోమవారానికి వాయిదా వేశారు. బీహార్, ఇతర రాష్ట్రాల్లో ఓటర్ల జాబితాల సవరణపై చర్చ కోరుతూ లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాకు ప్రతిపక్ష పార్టీలు సంయుక్త లేఖ రాశాయి. మరోవైపు రాజ్యసభలో కూడా ఇదే పరిస్థితి నెలకొంది. సభను ప్రారంభించిన డిప్యూటీ చైర్మెన్ హరివంశ నారాయణ్ సింగ్ జీరో అవర్‌కు ముందు సభ్యులు సమర్పించిన నోటీసులను చదివి వినిపించారు. రూల్ 267 కింద బీహార్‌లో ఎన్నికల సంఘం చేపట్టిన ప్రత్యేక ఇంటెన్సివ్ జాబితా సవరణ, ఒడిశాలో మహిళలు, బాలికలపై నేరాలు, ఇతర రాష్ట్రాల్లో బెంగాలీ వలస కార్మికులపై వివక్ష, ఛత్తీస్‌గఢ్‌లోని దుర్గ్‌లో ఇద్దరు నన్స్‌ను అన్యాయంగా అరెస్టు, అమెరికా విధించిన 25 శాతం సుంకాలు, జరిమానా ప్రభావం, ఐటీ రంగంలో భారీ తొలగింపులు వంటి అంశాలపై చర్చలు జరపాలని డిమాండ్ చేస్తూ సభ్యులు 30 నోటీసులు సమర్పించారు. వాటిని తిరస్కరిస్తున్నట్టు డిప్యూటీ చైర్మెన్ హరివంశ్ ప్రకటించారు. దీంతో ప్రతిపక్ష సభ్యులు ఆందోళన దిగారు. వెంటనే సభను మధ్యాహ్నం 12 గంటలకు వాయిదా వేశారు. అనంతరం తిరిగి ప్రారంభమైన సభలో ప్రతిపక్షాలు ఆందోళన కొనసాగించాయి. దీంతో సభను సోమవారానికి వాయిదా వేస్తున్నట్టు ప్యానల్ చైర్మెన్ ఘనశ్యామ్ తివారీ ప్రకటించారు.

# లోక్‌సభలో పదో రోజూ ఆగని ఆందోళనలు..

## సోమవారానికి వాయిదా



**న్యూఢిల్లీ-ప్రజా స్వేచ్ఛ**
పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ప్రారంభమై 10 రోజులవుతున్నా లోక్‌సభ లో ప్రతిపక్షాల ఆందోళనలు కొనసాగాయి. బీహార్ లో భారత ఎన్నికల కమిషన్ నిర్వహించిన ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ కు వ్యతిరేకంగా కాంగ్రెస్ సహా ప్రతిపక్ష ఎంపీలు ఆందోళన చేశారు. స్పీకర్ నచ్చజెప్పే ప్రయత్నం చేసినా ప్రతిపక్ష సభ్యులు పట్టించుకోకపోవడంతో సభను ముందుగా మధ్యాహ్నం 12 గంటల వరకు, ఆ తర్వాత 2 గంటల వరకు వాయిదా వేశారు.మధ్యాహ్నం 2 గంటలకు లోక్‌సభ తిరిగి ప్రారంభమైనా పరిస్థితిలో ఎలాంటి మార్పు కనిపించలేదు. ప్రతిపక్ష సభ్యులు తమ ఆందోళనను కంటిన్యూ చేశారు. బీహార్‌లో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్‌పై ప్రత్యేక చర్చ చేపట్టాలని నినాదాలు చేశారు. దాంతో స్పీకర్ ఓంబిర్లా సభను సోమవారానికి వాయిదా వేశారు. సోమవారం ఉదయం 11 గంటలకు లోక్‌సభ పునఃప్రారంభం కానుంది.అయితే లోక్‌సభలో 10వ రోజూ కూడా ఎలాంటి చర్చ జరగకపోయినా కేంద్ర ప్రభుత్వం మాత్రం మూడు కీలక బిల్లులను ప్రవేశపెట్టింది. అందులో రిప్రజెంటేషన్ ఆఫ్ షెడ్యూల్డ్ ట్రైబ్స్ ఇన్ అసెంబ్లీ కాన్‌స్టిట్యెన్సీస్ ఆఫ్ ద స్టేట్ గోవా బిల్లు - 2024, ఇండియన్ పోర్ట్స్ బిల్లు 2025, మర్చంట్ షిప్పింగ్ బిల్లు 2024 ఉన్నాయి.

# బెట్టింగ్ యాప్‌లపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సుప్రీం నోటీసులు



**న్యూఢిల్లీ బ్యూరో --ప్రజా స్వేచ్ఛ**
బెట్టింగ్ యాప్‌లను నిషేధించాలని కోరుతూ ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కెఎ పాల్ దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీంకోర్టు శుక్రవారం విచారణ చేపట్టింది. బెట్టింగ్ యాప్‌ల నిషేధం అంశంపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణ ఈ నెల 18వ తేదీకి వాయిదా వేసింది. గత విచారణలో కేంద్ర ప్రభుత్వానికి నోటీసులు ఇచ్చినా కౌంటర్ దాఖలు చేయకపోవడంపై సుప్రీంకోర్టు అసంతృప్తి వ్యక్తం చేసింది. కేంద్ర ప్రభుత్వ వైఖరి తెలుసుకునేందుకు మరొక అవకాశం ఇస్తున్నామని హెచ్చరించింది. బెట్టింగ్ యాప్‌ల నిషేధాన్ని కేంద్రం సమర్థిస్తుందా?, వ్యతిరేకిస్తుందా? ఎలాంటి యంత్రాంగాన్ని ఏర్పాటు చేస్తుందో చూద్దామని సుప్రీంకోర్టు చెప్పింది. తదుపరి విచారణలో మధ్యంతర ఆదేశాలు ఇస్తామని స్పష్టం చేసింది. సినిమా హీరోలు, సెలబ్రిటీలు బెట్టింగ్ యాప్‌లను ఎండార్స్ చేయకుండా నిషేధం విధించేలా మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వాలని కెఎ పాల్ ఈ పిటిషన్‌లో కోరారు. బెట్టింగ్ యాప్‌లతో ఎంతోమంది అమాయక యువకులు నష్టపోతున్నారని సుప్రీంకోర్టు దృష్టికి కెఎ పాల్ తీసుకెళ్లారు.


# ఆ విమానాల కొనుగోలుపై అమెరికాతో చర్చించలేదు..

## లోక్‌సభకు తెలిపిన కేంద్రం



**న్యూఢిల్లీ -ప్రజా స్వేచ్ఛ**
ఐదో తరం ఎఫ్-35 యుద్ధ విమానాల కొనుగోలు కోసం అమెరికా తో ఎలాంటి అధికారిక చర్చలు జరుపలేదని కేంద్ర ప్రభుత్వం లోక్‌సభ కు స్పష్టంచేసింది. కాంగ్రెస్ ఎంపీ బల్వంత్ బస్వంత్ వాంఖడే లోక్‌సభ లో అడిగిన ప్రశ్నకు శుక్రవారం భారత విదేశాంగ శాఖ సహాయ మంత్రి కీర్తి వర్ధన్ సింగ్ ఇచ్చిన లిఖితపూర్వక సమాధానంలో ఈ విషయాన్ని పేర్కొన్నాడు .ఈ ఏడాది ఫిబ్రవరిలో ప్రధాని నరేంద్రమోదీ అమెరికాలో పర్యటించారు. ఆ సందర్భంగా భారత్-అమెరికా చేసిన సంయుక్త ప్రకటనలో F-35 యుద్ధ విమానాల కొనుగోలు ప్రతిపాదన అంశాన్ని ప్రస్తావించారు. ఈ నేపథ్యంలో F-35 యుద్ధ విమానాల కొనుగోలు అంశం ఎంతవరకు వచ్చిందని వాంఖడే ప్రశ్నించారు. దాంతో ఆయన పైవిధంగా స్పందించారు.

# సైబర్ నేరగాళ్ల చేతిలో రూ.23 వేల కోట్లు నష్టపోయిన భారతీయులు



**న్యూఢిల్లీ -ప్రజా స్వేచ్ఛ**
భారత పౌరులు 2024 ఏడాదికిగాను సైబర్ నేరగాళ్ల చేతిలో మొత్తం రూ.23 వేల కోట్లు నష్టపోయారు. ఢిల్లీ కి చెందిన మీడియా, టెక్ కంపెనీ డాటా లీడ్స్ తన నివేదికలో ఈ విషయాన్ని వెల్లడించింది. మరోవైపు భారతీయులు ఈ ఏడాది రూ.1.2 లక్షల కోట్లు మోసపోయారని ఇండియన్ సైబర్ క్రైమ్ కోఆర్డినేషన్ సెంటర్ తెలిపింది. 2024లో సైబర్ నేరగాళ్ల చేతిలో భారతీయులు పోగొట్టుకున్న సొమ్ము 2023లో పోగొట్టుకున్న సొమ్ముతో పోల్చితే మూడింతలు ఎక్కువని, అదే సమయంలో 2023లో ఇండియన్స్ మోసపోయిన సొమ్ముతో పోల్చితే 10 రెట్లు ఎక్కువని డాటాలీడ్ వెల్లడించింది. 2023లో సైబర్ క్రిమినల్స్ భారతీయుల నుంచి రూ.7,465 కోట్లు దోచుకున్నారని, 2022లో రూ.2,306 కోట్లు దోపిడీ చేశారని తెలిపింది.సైబర్ నేరాలకు సంబంధించి 2024లో మొత్తం 20 లక్షల ఫిర్యాదులు నమోదయ్యాయని డాటాలీడ్స్ ప్రకటించింది. 2023లో నమోదైన 15.6 లక్షల ఫిర్యాదులతో పోల్చుకుంటే ఇది చాలా ఎక్కువ అని పేర్కొంది. ఇక 2019లో నమోదైన సైబర్ క్రైమ్స్ ఫిర్యాదులతో పోల్చుకుంటే 2024లో నమోదైన ఫిర్యాదులు 10 రెట్లు ఎక్కువని తెలిపింది.

# మధ్యప్రదేశ్ అసెంబ్లీలో గందరగోళం..

## మంత్రి రాజీనామాకు ప్రతిపక్షాలు డిమాండ్



**భోపాల్ -ప్రజా స్వేచ్ఛ**
మధ్యప్రదేశ్ అసెంబ్లీలో గందరగోళం నెలకొన్నది. వర్షాకాల సమావేశాల ఐదవ రోజు కూడా ప్రతిపక్షాల నినాదాలతో సభ దద్దరిల్లింది. ఆర్మీ ఆఫీసర్ కల్నల్ సోఫియా ఖురేషి గురించి గిరిజన సంక్షేమ మంత్రి విజయ్ షా చేసిన వ్యాఖ్యలపై సుప్రీంకోర్టులో విచారణ జరుగుతున్నది. ఈ నేపథ్యంలో మంత్రి విజయ్ షాపై ప్రతిపక్ష సభ్యులు తీవ్ర స్థాయిలో దాడి చేశారు. ఆయన రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. శాఖాపరమైన ప్రశ్నకు సమాధానం ఇవ్వడానికి మంత్రి లేచిన వెంటనే 'విజయ్ షా రాజీనామా' చేయాలన్న నినాదాలతో సభ ప్రతిధ్వనించింది. ఈ గందరగోళం కారణంగా స్పీకర్ నరేంద్ర సింగ్ తోమర్ సభను రెండుసార్లు వాయిదా వేశారు. పరిస్థితి అదుపులోకి రాకపోవడంతో చివరకు ఆగస్ట్ 4 వరకు అసెంబ్లీని వాయిదా వేశారు.

# అనిల్ అంబానీపై లుకౌట్ నోటీసులు..

## ఈ నెల 5న హాజరుకావాలని ఆదేశం
## జారీ చేసిన ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్



**న్యూఢిల్లీ,-ప్రజా స్వేచ్ఛ**
బ్యాంకుల రుణాల ఎగవేత కేసుల్లో రిలయన్స్‌గ్రూపు చైర్మన్ అనిల్ అంబానీకి గట్టి షాక్ తగిలింది. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) లుకౌట్ నోటీసులు జారీ చేసింది. రూ.3 వేల కోట్ల రుణ మోసం కేసుకు సంబంధించి ఈడీ శుక్రవారం సర్క్యులర్ జారీ చేసింది. లుకౌట్ నోటీసుల కంటే ముందు బ్యాంక్ రుణ ఎగవేత కేసులో అనిల్ అంబానీకి ఈడీ సమన్లు జారీ చేసింది. ఈ నెల 5న న్యూఢిల్లీలోని ఈడీ ప్రధాన కార్యాలయంలో హాజరుకావాలని ఆదేశించింది. ఈ కేసులో కంపెనీకి చెందిన ఇతర ఉన్నతాధికారులకు కూడా త్వరలో సమన్లు జారీ చేసే అవకాశాలున్నట్టు ఈడీ వర్గాలు వెల్లడించాయి.ఇప్పటికే అనిల్ అంబానీకి సంబంధించిన కంపెనీలో సోదాలు నిర్వహించిన ఈడీ..పలు కీలక డాక్యుమెంట్లు, కంప్యూటర్ సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు. వీటిని పరిశీలించిన ఈడీ అనిల్‌ను ప్రశ్నించేందుకు తాజాగా సమన్లు జారీ చేసింది. ఈ నేపథ్యంలో ఈడీ విచారణ నుంచి తప్పించుకునే అవకాశం లేకుండా ఉండేందుకు లుకౌట్ నోటీసులు జారీ చేసింది. 2017 నుంచి 2019 వరకు యెస్ బ్యాంక్ నుంచి తీసుకున్న రూ.3 వేల కోట్ల రుణాలను అక్రమంగా దారి మళ్లించారనే ఆరోపణలపై ఈడీ దర్యాప్తు చేపట్టిన విషయం తెలిసిందే. గ్రూపు కంపెనీలకు రుణాలు ఇవ్వడానికి ముందు బ్యాంక్ ప్రమోటర్లతో సంబంధం ఉన్న సంస్థలకు నిధులు బదిలీ అయ్యాయని ఈడీ అధికారులు గుర్తించారు. రిలయన్స్ హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్‌కు సంబంధించిన విషయాలను ఈడీతో అధికారులు పంచుకున్నారు. 2017-18 ఆర్థిక సంవత్సరంలో రూ.3,742.60 కోట్లుగా ఉన్న కార్పొరేట్ రుణ వితరణ ఆ మరుసటి ఏడాదికిగాను రూ.8,670 కోట్లకు పెరిగింది.

# సమస్యలపై పోరాటంలో కమ్యూనిస్టులది అగ్రభాగం

(మొదటి తరువాయి)

దించడంలో కమ్యూనిస్టులు ఎప్పుడూ ముందుంటారని అన్నారు. అబద్ధాల ప్రాతిపదికన రాజకీయాలు చేయకూడదని.. రాజకీయాల్లోకి వచ్చినప్పుడే నిర్ణయించుకున్నానని ఈ సందర్భంగా సిఎం అన్నారు. కమ్యూనిస్టులు ఉప్పు లాంటి వారు. ఎన్ని మసాలాలు ఉన్నా.. ఉప్పు లేకపోతే వంటకు రుచి రాదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి కమ్యూనిస్టులు చేసిన ఉద్యమాలు ఉపయోగపడ్డాయి. 2004లో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందంటే.. ఆనాడు విద్యుత్ ఉద్యమాలను లోతుగా ప్రజల్లోకి తీసుకెళ్లింది కమ్యూనిస్టు సోదరులని నమ్ముతున్నానని అన్నారు.. 2023లో మేము అధికారంలోకి రావడానికి ప్రత్యక్షంగానో.. పరోక్షంగానో వీరభద్రం చేసిన పాదయాత్రలు, పోరాటాలు కారణం కావొచ్చన్నారు. ప్రజా పాలనను కొనసాగించడానికి కూడా మీ సహకారం కావాలని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఇదిలావుంటే సీసీనియర్ పాత్రికేయులు రాసిన విశ్లేషణలు మాకెంతో ఉపయోగపడతాయని తెలిపారు. వార్తా కథనాలను నిశితంగా గమనిస్తూ ఉంటానని అన్నారు. పరిపాలనపై పట్టు సాధించాలంటే విశ్లేషణలు చదవాలని, అన్ని అంశాలు ఒకే చోట క్రోడీకరించి విశ్లేషణలు రాయడం ఎంతో ఉపయోగకరమని తెలియజేశారు. అయితే జర్నలిజం విలువలు దిగజారుతున్నాయని, ఇప్పుడు ప్రతి ఒక్కరు జర్నలిస్టుగా కనిపిస్తున్నారని అన్నారు. ఇందులో ఎవరు ఏమిటో మీరే చెప్పాలన్నారు. జర్నలిజం డెఫినేషన్ మారిందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. జర్నలిజం వృత్తిలో ఉన్నవాళ్లు తమ బాధ్యతను మరవకూడదన్నారు. సోషల్ మీడియా పేరుతో జర్నలిజంలోకి వస్తున్నా వారి విషయంలో జాగ్రత్తగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. సోషల్ మీడియా జర్నలిస్టులను వేరే చేయాలని.. వాళ్లను వేరుగా కూర్చోబెట్టాలని పాత్రికేయులకు సీఎం విజ్ఞప్తి చేశారు. వాళ్లు, మీరు ఒక్కటి కాదన్న భావనను ప్రజలకు కల్పించాల్సిన అవసరం ఉందని సీఎం స్పష్టం చేశారు. ఈ రోజు మీడియా, సోషల్ మీడియా, డిజిటల్ మీడియా ఎవరు పడితే వాడు జర్నలిస్ట్ అని గొప్పలు చెప్పుకుంటున్నారు. పెన్ను పేపర్ ఇస్తే ఏబీసీడీలు కూడా రాయలేని వారు కూడా నేను జర్నలిస్ట్‌ని అంటారన్నారు. ఏం జర్నలిస్ట్ అని అడిగితే సోషల్ మీడియా జర్నలిస్ట్ అంటున్నారు. పేరు పక్కనే జర్నలిస్ట్ అని పెట్టుకుంటారు అదేదో వాళ్ల ఇంటిపేరు అయినట్టు- అంటూ వ్యాఖ్యానించారు. వాళ్ల తాతలు, ముత్తాతల నుంచి జర్నలిజంలోనే పుట్టి పెరిగినట్టు. జర్నలిస్ట్ ఎల్లయ్య, జర్నలిస్ట్ పుల్లయ్యా అని పెట్టుకుంటున్నారు.

# తెలంగాణలో రేషన్ కార్డుల పండుగ

(మొదటి తరువాయి)

ఇస్తామని హామీ ఇచ్చారు. అలాగే కొత్తగా 5500 రేషన్ కార్డులు ఇస్తున్నామని నొక్కిచెప్పారు. ఈ విషయంపై బీఆర్ఎస్ నేతలు చర్చకు సిద్ధమా అని మంత్రి పొన్నం ప్రభాకర్ సవాల్ విసిరారు. రేషన్ కార్డుల్లో అర్హులు ఉంటే లబ్ధిదారులందరికీ అందజేస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ హామీ ఇచ్చారు. రేషన్ కార్డుల్లో 2,30,000 మంది నూతన పేర్లు చేర్చామని చెప్పుకొచ్చారు. రేషన్ కార్డులు రాని పేదలు దరఖాస్తు చేసుకుంటే పార్టీలకు అతీతంగా అందజేస్తామని స్పష్టం చేశారు. హైదరాబాద్‌లో రోడ్లు, విద్యుత్, ఇతర సమస్యలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పరిష్కరిస్తున్నామని వెల్లడించారు. 56941 రేషన్ కార్డులు ఉంటే 2లక్షల మందికి సన్నబియ్యం అందజేస్తున్నామని ప్రకటించారు. అభివృద్ధి పనుల్లో తమ ప్రభుత్వం రాజకీయం చేయదని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. శుక్రవారం జూబ్లీహిల్స్ నియోజకవర్గం రేషన్ కార్డుల పంపిణీని మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు. స్థానిక ఫంక్షన్ హాల్లో ఏర్పాటు-చేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హరిచందన, కార్పొరేటర్లు సీఎన్ రెడ్డి, దేదీప్య, రాజ్‌కుమార్ పటేల్ తదితరులతో కలిసి లబ్ధిదారులకు రేషన్ కార్డులు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. 11 ఏళ్ల తర్వాత తొలిసారిగా ప్రజాపాలన అందిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం రేషన్ కార్డులను అందజేసిందని ప్రకటించారు గత కేసీఆర్ ప్రభుత్వం పేదలకు ఎలాంటి సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించలేదని.. తమ ప్రభుత్వంలో రేషన్ కార్డుల కోసం ప్రజల ఎదురుచూపులకు తెరపడిందని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. ఈ సభలో వెంగళరావు నగర్ డివిజన్ కార్పొరేటర్ దేదీప్య మాట్లాడుతూ.. గత కేసీఆర్ ప్రభుత్వాన్ని విమర్శించడం సరికాదని అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృతంలోని తెలంగాణ ప్రభుత్వం సుమారు 6 లక్షల పై చిలుకు కార్డులను అందజేశామని తెలిపారు. దేదీప్య మాట్లాడుతుండగా మంత్రి పొన్నం ప్రభాకర్ అడ్డు తగిలారు. అప్పుడు మీ ప్రభుత్వం చేసిన ప్రతి విషయం ప్రజలు గమనించారని అన్నారు. అనంతరం దేదీప్య మాట్లాడిన తర్వాత ఆక్వా చైర్మన్ రాఘవరెడ్డి గత కేసీఆర్ ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. ఆ సమయంలో దేదీప్య మాట్లాడేందుకు ప్రయత్నించగా చాల్లే అమ్మ కూర్చో అంటూ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశించారు. పేదలకు నిజమైన సేవ చేసే పార్టీ కాంగ్రెస్ అని ఉద్ఘాటించారు.గతంలో ఎన్నడూ లేనివిధంగా తెలంగాణలో భారీ సంఖ్యలో రేషన్ కార్డులను తమ ప్రభుత్వం అందజేస్తోందని ఆక్వా చైర్మన్ రాఘవరెడ్డి పేర్కొన్నారు. ఈ సమావేశం అనంతరం వెంగళరావు నగర్ డివిజన్ కార్పొరేటర్ దేదీప్య మీడియాతో మాట్లాడారు. రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని రాజకీయ సభగా నిర్వహించారని ఆవేదన వ్యక్తం చేశారు. నియోజకవర్గానికి సంబంధం లేని వ్యక్తులను సభపై కూర్చోబెట్టారని మండిపడ్డారు. గత కేసీఆర్ ప్రభుత్వాన్ని విమర్శించడం తప్ప కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు చేసిందేమీ లేదని విమర్శించారు. ఆరు గ్యారెంటీ-లు ఇస్తామని గద్దెనెక్కిన రేవంత్ ప్రభుత్వం ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడంలో విఫలమైందని ధ్వజమెత్తారు కార్పొరేటర్ దేదీప్య. ఉచిత కరెంటు-, గ్యాస్ పథకం సరిగా అమలు కావడం లేదని కార్పొరేటర్ దేదీప్య విమర్శించారు. ఇప్పటికైనా గత ప్రభుత్వాలను విమర్శించడం మాని ప్రజలకు ఇచ్చిన హామీలు నిలబెట్టుకోవాలని సూచించారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఉప ఎన్నికలో దివంగత ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ కుటుంబంలో కేసీఆర్ ఎవరికీ సీటు- కేటాయించిన బీఆర్ఎస్ శ్రేణులంతా కలిసి పనిచేస్తామని ఉద్ఘాటించారు. ఉప ఎన్నికలో సీటు- ఆశిస్తున్నారా అని మీడియా ప్రతినిధులు అడిగిన సమాధానానికి బదులుగా పార్టీ సీటు- కేటాయిస్తే బరిలో ఉండేందుకు తాను సిద్ధమని ప్రకటించారు. అదే సమయంలో పార్టీ తరఫున ఎవరికీ సీటు-కేటాయించిన పార్టీ గెలుపు కోసం కృషి చేస్తానని దేదీప్య పేర్కొన్నారు.

# జాతీయ ఉత్తమ చలనచిత్ర అవార్డుల ప్రకటన

(మొదటి తరువాయి)

వర్సెస్ నార్వే - హిందీ) అవార్డుకు ఎంపికైంది. ఉత్తమ దర్శకుడి అవార్డు 'ది కేరళ స్టోరీ' డైరెక్టర్ సుదీప్తో సేన్‌ను వరించింది. జాతీయ అవార్డుల్లో తెలుగు సినిమా సత్తా చాటింది. ఉత్తమ తెలుగు చిత్రంగా ప్రముఖ దర్శకుడు అనిల్ రావిపూడి దర్శకత్వంలో నందమూరి బాలకృష్ణ నటించిన 'భగవంత్ కేసరీ'కి అవార్డు దక్కడం విశేషం. ఉత్తమ యాక్షన్ (స్టంట్ కొరియోగ్రఫీ)లో హన్-మాన్ చిత్రం అవార్డు అందుకోగా.. ఉత్తమ గేయ రచయితగా కాసర్ల శ్యామ్ (బలగం) అవార్డు దక్కించుకున్నాడు. ఇక హన్-మాన్ చిత్రానికి యాక్షన్ డైరెక్టర్స్‌గా నందు, పృథ్వీ పని చేశారు. బలగం సినిమాలోని ఊరు పల్లెటూరు సాంగ్‌కు జాతీయ అవార్డు దక్కింది. ఇక ఉత్తమ స్క్రీన్ ప్లే అవార్డును సాయి రాజేశ్ , నీలమ్ (బేబీ తెలుగు), రామ్ కుమార్, బాలకృష్ణన్ (పార్కింగ్ - తమిళం) అందుకున్నారు. ఉత్తమ నేపథ్య గాయకుడు పీవీయన్‌యస్ రోహిత్ (బేబీ), ఉత్తమ బాలనటు-డు/నటి అవార్డును సుకృతి వేణి (సుకుమార్ కుమార్తె - గాంధీ తాత చెట్టు- - తెలుగు), కబీర్ కందరే (జిప్సీ మరాఠీ), త్రిష, శ్రీనివాస్, భార్గవ్ (నాల్ 2- మరాఠీ) అందుకోవడం విశేషం. భగవంత్ కేసరి' అవార్డు దక్కించుకుంది. ఆ చిత్రంలో హీరోగా నటించిన నందమూరి బాలకృష్ణ ఈ పురస్కారంపై స్పందించారు. భగవంత్ కేసరి' 71వ జాతీయ చలన చిత్ర పురస్కారాల్లో ఉత్తమ తెలుగు చిత్రంగా ఎంపికవడం ఎంతో గర్వకారణం. ఈ గౌరవం మా చిత్ర బృందానికే చెందుతుంది. నిర్మాతలు సాహు గారపాటి, హరీశ్ పెద్ది, ఈ కథను అద్భుతంగా ఆవిష్కరించిన దర్శకుడు అనిల్ రావిపూడి, నటులు, సాంకేతిక నిపుణులు.. ఇలా అందరి కృషి వల్లే ఈ విజయం సాధ్యమైంది. జాతీయ అవార్డుల జ్యూరీకి నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నా. ఇతర విజేతలకు అభినందనలు. వారి ప్రతిభ భారతీయ సినీ రంగాన్ని మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్తుంది. ఈ గుర్తింపు మాకు మరింత స్ఫూర్తినిస్తూ.. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రేక్షకుల హృదయాలను తాకే శక్తిమంతమైన కథలను అందించాలన్న మా తపనను రెట్టింపు చేస్తోందని పేర్కొన్నారు. మా సినిమా 'హను-మాన్' రెండు కేటగిరీల్లో (యానిమేషన్- వీఎఫ్ఎక్స్, యాక్షన్ కొరియోగ్రఫీ) అవార్డులు దక్కించుకోవడం ఆనందంగా ఉంది. వీఎఫ్ఎక్స్ సూపర్‌వైజర్ వెంకట్‌కుమార్, స్టంట్ మాస్టర్స్ నందు, పృథ్వీలకు శుభాకాంక్షలు అంటూ దర్శకుడు ప్రశాంత్ వర్మ తెలిపారు.

## మోసం, దగా, నయవంచనకు మరో పేరు కాంగ్రెస్

(మొదటి తరువాయి)

అహంకారంతో ప్రజల అనుమతి లేకుండా భూముల సర్వే జరపాలనుకోవడం ఫాసిస్టు చర్య అన్నారు. మా భూములు మాగ్గావాలె అని మర్లవడ్డ రైతులపై అక్రమ కేసులు పెడుతున్న రేవంత్ రాక్షసత్వాన్ని అడ్డుకుంటామన్నారు.ఫార్మా రైతులను నిలువునా ముంచి అనుముల అన్నదమ్ముల కోసమే ఫ్యూచర్ సిటీని రేవంత్ రెడ్డి నిర్మిస్తున్నాడని కేటీఆర్ విమర్శించారు. అడుగడుగునా అన్నదాతలు మర్లవడుతున్నా, ఏకంగా ఎమ్మెల్యేల ఇళ్లు ముట్టడిస్తున్నా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బుద్ధి రావడం లేదన్నారు. చట్టప్రకారం భూములను తిరిగి పొందే హక్కు ఉన్న రైతులతో ప్రభుత్వం ఎందుకు చర్చించడం లేదని ప్రశ్నించారు. ఓవైపు ఫార్మా సిటీ రద్దు చేస్తున్నట్టు ప్రకటించి, మరోవైపు కొనసాగిస్తామని హైకోర్టులో అఫిడవిట్ దాఖలు చేసిన రేవంత్ ప్రభుత్వం, అటు ప్రజలను, ఇటు న్యాయస్థానాలను మోసం చేసిందన్నారు. ఫార్మా సిటీ రద్దైతే తమ భూములు తిరిగి వస్తాయని ఆశపడ్డ రైతుల నోట్లో మట్టికొడుతున్న రేవంత్ రెడ్డికి కర్రుగాల్చి వాతపెట్టేందుకు అన్నదాతలు సిద్ధంగా ఉన్నారని కేటీఆర్ హెచ్చరించారు. లగచర్ల గిరిజన రైతుల భూములు, కంచె గచ్చిబౌలి అటవీ భూములు, అనుముల బ్రదర్స్ కోసం ఇప్పుడు ఫార్మాసిటీ అన్నదాతల భూములను చెరబట్టే పన్నాగాల దాకా.. రేవంత్ పాపాల పుట్ట రోజురోజుకూ పెరిగిపోతూనే ఉందన్నారు కేటీఆర్. అబద్ధపు హామీలి ఇవ్వడం, యథేచ్ఛగా చట్టాలను ఉల్లంఘించడం, ప్రశ్నించిన వారిని వేధించడం, సిగ్గులేకుండా భూ కబ్జాలు చేయడమే మూల స్తంభాలుగా రేవంత్ ప్రభుత్వ పాలన నడుస్తుందని కేటీఆర్ మండిపడ్డారు. అంతరించి పోయాయని అనుకున్న రాబందులు కాంగ్రెస్ నేతల రూపంలో తెలంగాణ ప్రజలను పీక్కుతింటున్నాయని కేటీఆర్ నిప్పులు చెరిగారు.

## సాగునీటి జలాలపై అవగాహన తెచ్చుకోండి

(మొదటి తరువాయి)

తెలంగాణ భవన్‌లో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. గురువారం నారా లోకేశ్ మాట్లాడుతూ.. మిగులు జలాలు సముద్రంలో కలుస్తున్నాయి.. కనబడుతలేదా అంటున్నాడు. అధికారం ఉంది కదా.. మందబలం ఉంది.. సీఎం రేవంత్, కేంద్రం మా చేతుల్లో ఉన్నారని ఏది మాట్లాడితే అది మాట్లాడితే చెల్లుతదనుకుంటే పొరపాటని అన్నారు. మిగులు జలాలు సముంద్రంలో కలుస్తున్నాయి అంటున్నారు కదా.. ఒక వేళ నీళ్లు ఉన్నదే నిజమైతే కేంద్ర ప్రభుత్వ సంస్థలు సెంట్రల్ వాటర్ కమిషన్ మీ డీపీఆర్‌ను ఎందుకు తిప్పి పంపింది. గోదావరి రివర్ మేనేజమెంట్ బోర్డు ఎందుకు తిప్పి పంపింది. కేంద్ర ప్రభుత్వ పర్యావరణ మంత్రిత్వ శాఖ కూడా తిరస్కరించింది. నీళ్లు ఉన్నది నిజమైతే నాలుగు కేంద్ర సంస్థలు బనచర్లకు ఎందుకు తిరస్కరించాయో లోకేశ్ సమాధానం చెప్పాలి. గోదావరిలో తెలంగాణ వాటా ఎంత..? ఏపీ వాటా ఎంతో సమాధానం చెప్పాలని నారా లోకేశ్‌ను హరీశ్‌రావు డిమాండ్ చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు పొక్క కొట్టి తీసుకుపోతున్నామా..? పొక్క కొట్టేందుకు ఇది ఏమైనా శ్రీశైలం ప్రాజెక్టా..? పోతిరెడ్డిపాడు ప్రాజెక్టా..? ఇది ఏమైనా ఉమ్మడి ఆంధ్రప్రదేశా..? కాళేశ్వరం ఒక లిఫ్ట్ ఇరిగేష్ ప్రాజెక్టు.. దీనికి పొక్క కొట్టుడు, చిల్లు కొట్టు-డు ఉండదు. ఆనాడు ఉమ్మడి ఏపీలో ఈనాటి కాంగ్రెస్ నేతలు పదవుల కోసం పెదవులు మూసుకోవడం వల్ల మీరు ఆడిందే ఆట పాడిందే పాట.. పోతిరెడ్డి పాడుకు పొక్క కొట్టి నీళ్లు తీసుకుపోయారు.. ఈనాటి కాంగ్రెస్ నాయకుల మౌనం వల్ల తెలంగాణకు తీవ్ర అన్యాయం జరిగింది. కానీ ఇక్కడున్నది బీఆర్ఎస్ పార్టీ. తెలంగాణ రాష్ట్రంగా ఉంది. ఇష్టమొచ్చినట్టు- పొక్క కొడుతాం అంటే చూసుకుంటూ ఊరుకోం అని నారా లోకేశ్‌ను హరీశ్‌రావు హెచ్చరించారు.

## మరోసారి సుంకాలతో విరుచుకుపడిన ట్రంప్..

(మొదటి తరువాయి)

మినహాయింపునిచ్చారు.
పరస్పర సుంకాలు ఏ దేశంపై ఎంతంటే..
41 శాతం- సిరియా
40 శాతం- లావోస్, మయన్మార్
39 శాతం- స్విట్జర్లాండ్
35 శాతం- ఇరాక్, సెర్బియా
30 శాతం- అల్జీరియా, బోస్నియా, హెర్జ్‌గోవినా , లిబియా, దక్షిణాఫ్రికా
25 శాతం- భారత్, బ్రూనై, కజకిస్థాన్, మాల్డోవా, టునీషియా
20 శాతం- బంగ్లాదేశ్, శ్రీలంక, తైవాన్, వియత్నామ్
19 శాతం- పాకిస్థాన్, మలేషియా, ఇండోనేషియా, కంబోడియా, ఫిప్పీన్స్, థాయ్‌లాండ్
18 శాతం- నికరాగువా
15 శాతం- ఇజ్రాయెల్, జపాన్, టర్కీ, నైజీరియా, ఘనా, పలు ఇతర దేశాలు
10 శాతం- బ్రెజిల్, యూకే, ఫ్లాక్‌లాండ్ దీవులు

## మా దగ్గర ఆటంబాంబు లాంటి ఆధారాలున్నాయి..

(మొదటి తరువాయి)

అక్రమాలు జరిగాయని రాహుల్‌గాంధీ విమర్శించారు. ఓటరు సవరణ చేపట్టి కోట్లాది మంది కొత్త ఓటర్లను అదనంగా చేరుస్తున్నారని, దీనిపై మరింత లోతుగా అధ్యయనం చేస్తే ఈసీ వ్యవహారం బయటపడిందని చెప్పారు. ఆరు నెలలపాటు తాము సొంతంగా దర్యాప్తు జరిపి ఆటమ్ బాంబు లాంటి ఆధారాలను సాధించామన్నారు.ఆ బాంబు పేలిన రోజు ఎన్నికల సంఘం దాక్కోవడానికి కూడా అవకాశమే ఉండదని రాహుల్‌గాంధీ వ్యాఖ్యానించారు. బీజేపీ కోసమే ఈసీ ఓట్ల చోరీకి పాల్పడుతోందని, ఇది దేశద్రోహం కంటే తక్కువేం కాదని మండిపడ్డారు. దేశ ప్రయోజనాలకు వ్యతిరేకంగా పనిచేస్తున్న ఏ ఒక్కరినీ తాము వదిలిపెట్టబోమని హెచ్చరించారు. అధికారులు రిటైర్ అయినా, ఎక్కడ దాక్కున్నా కనిపెడతామని వార్నింగ్ ఇచ్చారు.

## ఉపరాష్ట్రపతి ఎన్నికకు షెడ్యూల్ విడుదల

(మొదటి తరువాయి)

దీనిపై ఆగస్టు 7న ఎన్నికల సంఘం నోటిఫికేషన్ జారీ చేయనుంది. నామినేషన్ల దాఖలుకు చివరితేదీ ఆగస్టు 21గా ప్రకటించింది. పోలింగ్ తేదీ నాడే అంటే సెప్టెంబర్ 9నే ఫలితాలు వెల్లడి కానున్నాయి. ఉప రాష్ట్రపతి పదవికి ఎన్డీయే కూటమి.. ఎవరిని ఎంపిక చేస్తుందన్న దానిపై ఆసక్తి నెలకొంది. ఇప్పటికే రేసులో పలువురి పేర్లు తెర పైకి వచ్చాయి. బిహార్ ముఖ్యమంత్రి నీతీశ్‌కుమార్, జేడీయూ నేత హరివంశ్ నారాయణ్ సింగ్, కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ సహా పలువురు నేతల పేర్లు ఉప రాష్ట్రపతి రేసులో ఉన్న సంగతి తెలిసిందే. పార్టీ సిద్ధాంతాలు, భావజాలానికి అనుగుణంగా వ్యవహరించే నేతకు భాజపా ఆ పదవిని అప్పగిస్తుందని సమాచారం. ఇదిలావుంటే ఆరోగ్యపరమైన కారణాలతో రాజీనామా చేస్తున్నట్లు- రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముకు లేఖ పంపారు. 2022 ఆగస్టు 11న ఉప రాష్ట్రపతిగా బాధ్యతలు చేపట్టిన ధన్‌ఖడ్‌కు 2027 ఆగస్టు వరకూ పదవీకాలం ఉంది. అయితే రెండేళ్ల 344 రోజులకే వైదొలిగారు. 74 ఏళ్ల ధన్‌ఖడ్ తర్వాత ఉప రాష్ట్రపతిగా ఎవరిని ఎన్నుకుంటారనే అంశంపై ఆసక్తి నెలకొంది. ఉభయ సభల్లో వివిధ ఖాళీలతో కలిపి సభ్యుల సంఖ్య ప్రస్తుతం 786గా ఉంది. ఇందులో మెజారిటీకి 394 మంది మద్దతు అవసరం. లోక్‌సభలో ఎన్డీయేకు 293 మంది సభ్యుల బలముంది. రాజ్యసభలో 129 మంది మద్దతుంది. మరోవైపు విపక్ష కూటమికి లోక్‌సభలో 234 మంది సభ్యులు, రాజ్యసభలో 79 మంది సభ్యుల బలముంది. మొత్తంగా ఎన్డీయేకు 422 మంది, విపక్ష కూటమికి 313 మంది అనుకూలంగా ఉన్నారు. ఇలా ఉభయ సభల్లో మెజారిటీ లేనప్పటికీ ఉప రాష్ట్రపతి ఎన్నికలో పోటీ చేసేందుకు విపక్షాలు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది.

## రష్యాతో చమురు బేరం కొనసాగుతుంది

(మొదటి తరువాయి)

ఏమీ లేదని భారత్ పేర్కొంది. ముఖ్యమైన ఎజెండాపైనే తమ రెండు దేశాలు దృష్టి సారించాయని, అదే విధంగా రష్యా నుంచి చమురు కొనుగోలుకు భారత్ కట్టుబడి ఉందని స్పష్టం చేసింది. భారత విదేశాంగ అధికార ప్రతినిధి రణధీర్ జైశ్వాల్ శుక్రవారం నాడిక్కడ మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. భారత్-అమెరికా దేశాల భాగస్వామ్యం అనేక మార్పులు, సవాళ్లను ఎదుర్కొందని తెలిపారు. ఇందుకు అనుగుణంగానే ముఖ్యమైన ఎజెండాపైనే తాము దృష్టి సారించామని చెప్పారు. ఈ భాగస్వామ్యం కొనసాగుతుందని విశ్వసిస్తున్నట్టు- ఆశాభావం వ్యక్తం చేశారు. రక్షణ సంబంధాల్లో అమెరికాతో భారత్ బలమైన భాగస్వామ్యాన్ని కలిగి ఉందన్నారు. గత కొన్నేళ్లుగా ఇవి మరింత బలపడ్డాయని చెప్పారు. ఏ రెండు దేశాల మధ్య సంబంధాలు మూడో దేశం కోణంలో చూడకూడదని, వివిధ దేశాలతో మన సంబంధాలు వేటికవే సొంత అర్హతలు కలిగి ఉన్నాయని జైశ్వాల్ అన్నారు. భారత్-రష్యా సంబంధాలపై మాట్లాడుతూ.. రెండు దేశాల మధ్య నిలకడైన సంబంధాలు ఉన్నాయని, కాలపరీక్షకు నిలిచిన భాగస్వామ్యం తమదని చెప్పారు. అంతర్జాతీయ పరిస్థితులకు అనుగుణంగానే తమ నిర్ణయాలు ఉంటాయని, దేశ ఇంధన ప్రయోజనాలను కాపాడుకోవడంతో భాగంగా అంతర్జాతీయ మార్కెట్లో అత్యుత్తమంగా ఉన్న వాటిని ఎంపిక చేసుకుని భారత్ ముందుకు సాగుతుందని అన్నారు. దేశ ఇంధన ప్రయోజనాలను కాపాడుకోవడంలో భాగంగా అంతర్జాతీయ మార్కెట్లో అత్యుత్తమంగా ఉన్న వాటిని ఎంపిక చేసుకుంటూ ముందుకు వెళ్తామన్నారు.

## సీఎం రేవంత్‌కు కాళేశ్వరం నివేదిక

(మొదటి తరువాయి)

కాళేశ్వరం బ్యారేజీల నిర్మాణంలో అన్ని రకాల వైఫల్యాలు జరిగాయని, దీనికి కింది స్థాయి నుంచి ఉన్నత స్థాయి వరకు పలువురు కారణమని నివేదికలో జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ స్పష్టం చేసినట్లు- తెలిసింది. వ్యవస్థలు కాకుండా వ్యక్తుల ఇష్టాల ప్రకారం పనులు జరిగాయని, ఉన్నత స్థాయిలో వచ్చిన ఒత్తిడులకు లొంగి నిబంధనలకు విరుద్ధంగా నిర్ణయాలు తీసుకొన్నారని, ఆర్థిక అవకతవకలు జరిగాయని... ఇలా పలు అంశాలను కాళేశ్వరం న్యాయ విచారణ కమిషన్ పేర్కొన్నట్లు- సమాచారం. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలకు సంబంధించి డీపీఆర్ తయారీ మొదలుకొని మేడిగడ్డ బ్యారేజీ కుంగడం... అన్నారం, సుందిళ్ల బ్యారేజీలలో సీపేజీల వరకు ఎప్పుడు ఏం జరిగింది... రికార్డుల ఆధారంగా ఎక్కడ ఎవరు బాధ్యులన్నది వివరంగా నివేదికలో తెలియజేసినట్లు- విశ్వసనీయవర్గాల ద్వారా తెలిసింది.

## సంపాదకీయం

# విపత్తు సాయం కోసం ప్రత్యేక దళం !

విపత్తుల సమయంలో సకాలంలో స్పందించేలా వ్యవస్థను పటిష్టం చేసుకోవాల్సిన అవసరం ఉంది. విపత్తు నిర్వహణకు కూడా ఆర్మీలాంటి దళాన్ని ఏర్పాటు చేసి శిక్షణ ఇస్తే మంచిది. భూకంపాలు, అగ్నిప్రమాలు, వరదలు లాంటి ప్రమాదాల సమయాల్లో తక్షణం స్పందించేలా శిక్షణ ఇవ్వాల్సి ఉంటుంది. దేశంలో ఎక్కడ ఏ మూల ప్రమాదం జరిగినా సహాయక చర్యలకు దిగేలా తీర్చిదిద్దాలి. ఇలాంటి దళాలను ఏర్పాటు చేయడంతో పాటు,ఆర్థిక సంపత్తిని కూడా కట్టిబెడితే మంచిది. దీనిద్వారా విపత్తు నిర్వహణతో పాటు, నిరుద్యోగ సమస్యకూడా కొంతమేర తీరవచ్చు. విపత్తు నిర్వహణ అన్నది ఉమ్మడి వ్యవహారంగా ఉంటనే ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు తక్షణం ఆదుకునేలా చర్యలు తీసుకునే అవకాశం ఉంటుంది. దీనికి ప్రత్యేక యంత్రాంగం ఏర్పాటు చేసుకోవాలి. ప్రత్యేకంగా నిధులను సమకూర్చాలి. లేదా కేంద్ర,రాష్ట్రాలు ఉమ్మడిగా నిధులు సమకూర్చాలి. అలాగే దీనిని సైన్యంలో ఒక భాగంగా చేస్తే మంచి ఫలితాలు వస్తాయి. భారత్ లాంటి దేశానికి ఇది తక్షణావసరమని పాలకులు గుర్తించాలి. ఇప్పటివరకు జరిగిన అనేక విపత్తులను దృష్టిలో పెట్టుకుని తగిన తర్ఫీదు ఇచ్చి స్వయం శక్తిగా దీనిని రూపొదించాలి. దేశంలో ఎక్కడ ఏ మూలన ఎలాంటి ఉపద్రవం వచ్చిపడినా తక్షణం రంగంలోకి దిగేలా అన్ని రాష్ట్రాల్లో సన్నద్ధంగా ఉండేలా చూడాలి. ఈ దిశగా ఆలోచ నలు చేసి ఆచరణకు సిద్దపడాలి. ఎన్డీఆర్ఎఫ్ దళాలు ఉన్నా దానిని మరితంగా పటిష్టం చేయాలి. దీనికి ఆర్మీ తరహా వ్యవస్థ అవసరం ఉంది. దేశంలో ఏ మూల ఎలాంటి ఉపద్రవం ముంచుకుని వచ్చినా సకాలంలో చేరుకుని సేవలు అందించే విధంగా తయారు కావాల్సి ఉంది. రైలు ప్రమాదాలు కావచ్చు.. వరదలు, భూకంపాలు వంటి ప్రకృతి వైపరీత్యాల సమయంలో సకాలంలో సత్వర సేవలు అందించే వీలు కలుగుతుంది. ఇటీవలి వరదలు, రైలు ప్రమాదాలు చూశాక శిక్షిత సిబ్బందంది అవసరముందని తెలుస్తోంది. దానికి సాంకేతికంగా సహాయ సహకారం అందించాలి. ప్రస్తుతానికి విపత్తులను ఎదుర్కోవడంలో ఆయా రాష్ట్రాల ప్రభుత్వాలు అనుసరించిన మార్గాలే ఇప్పుడు శరణ్యంగా మారాయి. ఈ దుస్తితి పోవాలంటే ఓ అత్యున్నత వ్యవస్థ అవసరం అన్నది గుర్తించాలి. కేంద్రరాష్ట్రాలు ఇందుకు ముందుకు రావాలి. ఉమ్మడిగా వ్యవస్థను తయారు చేసుకోవాలి. దీనిని ఆర్మీలో భాగంగా చేస్తే మరీ మంచిది. సాధారణ ఆర్మీ ఇలాంటి సమయాల్లో అంతగా పనిచేయకపోవచ్చు. కానీ అప్పుడు ఎక్కడ ఏ ఉపద్రవం వచ్చినా రంగంలోకి దిగేలా అవకాశం ఉంటుంది. ఏటా దేశవ్యాప్తంగా భారీ వర్షాల కారణంగా వరదలు ముంచెత్తుతున్నాయి. భారీ వర్షాల మూలంగా పెద్దయెత్తున నీరు వచ్చి చేరుతుండడంతో ప్రధానమైన డ్యాముల గేట్లను తెరవాల్సి రావడంతో దిగువన ఉన్న లోతట్టు ప్రాంతాలు జలదిగ్బంధనంలో చిక్కుకుని విలవిల్లా డుతున్నాయి. విపత్తుల సమయంలో స్వతంత్ర వ్యవస్థ రంగంలోకి దిగి ప్రజలను కాపాడడంతో పాటు, సహయాక చర్యల్లో నిమగ్నమయ్యేలా ఉంటే విమర్శలకు ఆస్కారం ఉండదు. హిమాచల్ ప్రదేశ్, మహారాష్ట్ర, కర్నాటక, కేరళ తమిళనాడు, తెలంగాణ, ఎపిల్లో ఏటా కుండపోతగా కురుస్తున్న వర్షాలతో ప్రజాజీవనం అతలాకుతలం అవుతున్నాయి. పొంగిపొర్లుతున్న వాగులు, వంకలు, విరిగిపడుతున్న కొండ చరియలు, తెగిపోయిన రోడ్లు సాధారణ పౌర జీవనాన్ని అతలాకుతలం చేస్తున్నాయి. లోతట్టు ప్రాంత ప్రజలను సకాలంలో సహాయక శిబిరాలకు తరలించడం, ప్రాణనష్టాన్ని తగ్గించగలగడం అన్నది ఇలాంటి సమయాల్లో ముఖ్యం. పునరావాస శిబిరాల్లో బాధితులకు మంచినీరు, ఆహారం, మందులు వంటి కనీస సదుపాయాలు కల్పించడం, అంటువ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం కూడా ముఖ్యమే. ప్రత్యేక యంత్రాంగం ఉండివుంటే వెంటనే రంగంలోకి దిగి యుద్ధ ప్రాతిపదికపై సహాయక చర్యలు చేపట్టే వీలుంటుంది. ప్రస్తుత వ్యవస్థలో ముంపు ప్రాంతాల ప్రజలను సురక్షితంగా బయటకు తీసుకురావడంలో కేంద్ర, రాష్ట్ర విపత్తు, సహాయక బృందాలు ప్రశంసనీయమైన కృషిచేస్తున్నాయి. అయితే ఇందులో ప్రధాన భూమిక రాష్ట్రాలదిగానే ఉంటోంది. అలాగాకుండా వ్యవస్థ ఉంటే సాయం కోసం కేంద్రంవైపు చూడాల్సిన ఆగత్యం రాదు. ఇప్పటికే స్వచ్ఛంద సంస్థలు, సహకార సంఘాలు, చలన చిత్ర పరిశ్రమ, ఇతర రాష్ట్ర ప్రభుత్వాలు, ప్రజలు ఉదారంగా ముందుకు వచ్చి విరాళాలందిస్తున్నారు. అయితే ఏటా ఎక్కడో ఓ చోట ఇలాంటి విపత్తులు సర్వ సాధారణంగా మారిన దశలో ప్రత్యేక,శాశ్వత ఏర్పాటు అవసరాన్ని గుర్తించాలి. అసాధారణ వరదలు కావడంతో పెద్దయెత్తున ఆస్తినష్టం కలిగించాయి. ఇటీవలి వరదల్లో వేల ఎకరాల్లో పంటలు తుడిచి పెట్టుకునిపోయాయి. రాష్ట్ర విపత్తుల నిర్వహణ, సహాయక అథారిటీని పటిష్టపరచినప్పటికీ ఇప్పుడు సంభవించిన విపత్తు అసాధారణమైనది. దీనిని ఎదుర్కోవడం అంత తేలికేమీ కాదు. అయినా, పరిస్థితి తీవ్రతకు మించిన వేగంతో ప్రభుత్వం కదిలింది. నదికి ఇరువైపులా వున్న ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేసింది. ఇకపోతే విపత్త బృందం ఉంటే నష్టం అంచనా కూడా వెంటనే గుర్తించవచ్చు. లేకుంటే కేంద్రబృందం ఎప్పుడో నెల తరవాత రావడం...పోటోలు చూడడం.. అంచనా వేయడం జరుగుతోంది. అలా గాకుండా వెంటనే నష్టం అంచనాలు కూడా జరిగిపోవాలి. సహాయక చర్యలతో పాటు పునరావాస చర్యల్లో కూడా ఈ బృందాలు పాల్గొనేలా చేయాలి. ఇలా చేస్తే మంచి ఫలితాలతో పాటు సకాలంలో సాయం అందగలదు.

## మోగిన ఉపరాష్ట్రపతి

# ఎన్నికల నగారా

**-ఆగస్టు 7న నోటిఫికేషన్ జారీ**
**- సెప్టెంబర్ 9న పోలింగ్, కౌంటింగ్**
**- ఈసీ షెడ్యూల్ విడుదల**




ప్రజా స్వేచ్ఛ -న్యూఢిల్లీ

ఉపరాష్ట్రపతి ఎన్నిక నగారా మోగింది. కేంద్ర ఎన్నికల సంఘం శుక్రవారం ఉపరాష్ట్రపతి ఎన్నిక షెడ్యూల్‌ను విడుదల చేసింది. సెప్టెంబర్ 9న ఉపరాష్ట్రపతి ఎన్నిక పోలింగ్, కౌంటింగ్ ఉండనున్నట్టు తెలిపింది. ఆగస్టు 7న ఉపరాష్ట్రపతి ఎన్నికకు నోటిఫికేషన్ జారీ కానున్నట్టు స్పష్టం చేసింది. నామినేషన్ల స్వీకరణకు ఆగస్టు 21ని ఎన్నికల సంఘం ఖరారు చేసింది. స్వీకరించిన నామినేషన్ల పరిశీలన 22న జరగనుంది. ఆగస్టు 25లోపు నామినేషన్ల ను ఉపసంహరించుకో వచ్చని పేర్కొంది. సెప్టెంబర్ 9న ఉదయం 10గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు ఎన్నిక, ఆ తరువాత ఓట్ల లెక్కింపు ప్రక్రియ జరగనుంది. జులై 22న జగదీప్ ధన్కర్ అనూహ్యంగా ఉపరాష్ట్ర పతి పదవికి రాజీనామా చేశారు. దీంతో ఉపరాష్ట్రపతి ఎన్నిక అనివార్యమైంది. ఆరోగ్య కారణాల రీత్యా తన పదవికి రాజీనామా చేస్తున్నట్టు ఆయన రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు రాజీనామా అందజేశారు. ఇందుకు రాష్ట్రపతి ఆమోదం తెలిపారు. దీంతో ఎన్నికల సంఘం ఉపరాష్ట్రపతి ఎన్నికకు ప్రక్రియను ప్రారంభించింది. అందులో భాగంగా షెడ్యూల్‌ను విడుదల చేసింది.

### ఉపరాష్ట్రపతి రేసులో ఎవరెవరు?

ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్కర్ మరో రెండేండ్ల పదవీ కాలం ఉన్నప్పటికీ రాజీనామా చేయడంతో దేశంలో రెండో అత్యున్నత స్థానం ఖాళీ అయింది. ఈ నేపథ్యంలో తదుపరి ఉపరాష్ట్రపతి ఎవరనే అంశంపై విస్తృతంగా చర్చ జరుగుతోంది. అధికార పార్టీ పలువురి పేర్లను పరిశీలిస్తున్నట్టు తెలుస్తుంది. ఈ నేపథ్యంలో ఉపరాష్ట్రపతి రేసులో పలువురి పేర్లు వినిపిస్తున్నాయి. అందులో బీహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్, కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి. వీరితోపాటు జేడీయూ ఎంపీ, రాజ్యసభ డిప్యూటీ చైర్మెన్ హరివంశ్ నారాయణ్ సింగ్ కూడా ఉపరాష్ట్రపతి రేసులో ఉన్నారు. అదే విధంగా ఇద్దరు లెఫ్టినెంట్ గవర్నర్లు కూడా ఈ రేసులో ఉన్నట్టు తెలుస్తోంది. జమ్మూ కాశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా, ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ సక్సేనాలో ఎవరికో ఒకరికి అవకాశం ఇవ్వనున్నట్టు ప్రభుత్వ వర్గాల్లో తీవ్రంగా చర్చ నడుస్తోంది. అయితే, ఇప్పుడు అనూహ్యంగా కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ పేరు కూడా రేసులోకి వచ్చింది. దీంతో ఈ పదవి చేపట్టబోయేది ఎవరన్నది ఆసక్తికరంగా మారింది.




### ఓటర్లు వీరే

రాజ్యాంగంలోని ఆర్టికల్ 66 ప్రకారం 233 మంది రాజ్యసభ సభ్యులు (ప్రస్తుతం ఐదు స్థానాలు ఖాళీగా ఉన్నాయి), 12 మంది రాజ్య సభ నామినేటేడ్ సభ్యులు, 543 మంది లోక్‌సభ సభ్యులు (ప్రస్తుతం ఒక స్థానం ఖాళీగా ఉంది) మొత్తం 788 మంది ఓటు హక్కును వినియోగించుకోవాల్సి ఉంది. కానీ ఆరు ఖాళీలతో ప్రస్తుతం 782 మంది తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు.

# అత్యాచారం కేసులో దోషిగా తేలిన ప్రజ్వల్ రేవణ్ణ

బెంగుళూరు-ప్రజా స్వేచ్ఛ

మాజీ ప్రధాని హెచ్‌డీ దేవగౌడ మనవడు.. హసన్ నియోజకవర్గానికి చెందిన జనతాదళ్ పార్టీ మాజీ ఎంపీ ప్రజ్వల్ రేవణ్ణ.. అత్యాచారం కేసులో దోషిగా తేలారు. మాజీ ఎంపీలు, ఎమ్మెల్యేలపై విచారణ చేపట్టే ప్రత్యేక కోర్టు రేవణ్ణ కేసులో ఇవాళ తీర్పు ఇచ్చింది. ప్రజ్వల్ రేవణ్ణపై మూడు అత్యాచారం కేసులు ఉన్నాయి. ఒకటి లైంగిక దాడి ఆరోపణ కేసు ఉన్నది. అయితే ఓ కేసులో పూర్తి స్థాయి విచారణ ముగిసింది. హసన్‌లోని గన్నికాడ ఫార్మ్‌హౌజ్‌లో ఉన్న ఇంట్లో 48 ఏళ్ల మహిళ పనిమనిషిగా చేసింది. ఆమెపై రేవణ్ణ లైంగిక దాడి చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఆ బాధితురాలి కేసులో ఇవాళ ప్రత్యేక కోర్టు తీర్పును





ఇచ్చింది. అయితే ఆగస్టు 2వ తేదీన ఈ కేసులో శిక్షకు సంబంధించిన తుది తీర్పును ఆ కోర్టు వెల్లడించనున్నది.అత్యాచార యత్నానికి సంబంధించిన వీడియోను ప్రజ్వల్ షూట్ చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. కేఆర్ నగర్ పోలీసు స్టేషన్‌లో ఆ కేసు రిజిస్టర్ చేశారు. స్పెషల్ కోర్టు జడ్జి సంతోష్ గజానన భట్ తీర్పు ఇచ్చారు. అత్యాచార కేసులో సిట్ దర్యాప్తు చేపట్టింది. ఐపీసీలోని 376(2)(కే), 376(2)(ఎన్), ఐటీ చట్టంలోని 66ఈ సెక్షన్ల కింద రేవణ్ణపై కేసు బుక్ చేశారు. ఇంట్లో పనిచేసే మహిళపై 2021లో రెండుసార్లు లైంగిక దాడి చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. 113 మంది సాక్ష్యులను విచారించారు. జూలై 18వ తేదీన ఈ కేసులో దర్యాప్తు పూర్తి అయ్యింది. అనేక మంది మహిళలపై ప్రజ్వల్ రేవణ్ణ .. అత్యాచారానికి పాల్పడినట్లు ఆరోపణలు ఉన్నాయి. గతంలో కొన్ని వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. ఏప్రిల్ 2023లో ప్రజ్వల్ రేవణ్ణపై తొలిసారి ఫిర్యాదు నమోదు చేశారు.

# 8 మందిని పెళ్లాడి దోచుకున్న మహిళ.. 9వ పెళ్లికి సిద్ధమవుతుండగా అరెస్ట్

ముంబై ప్రజా స్వేచ్ఛ

ఒక మహిళ 8 మందిని పెళ్లాడింది. ఆ భర్తలను బెదిరించి దోచుకున్నది. తాజాగా 9వ పెళ్లి కోసం ఆమె ప్రయత్నిస్తున్నది. మాజీ భర్తల ఫిర్యాదు నేపథ్యంలో ఆ మహిళను పోలీసులు అరెస్ట్ చేశారు. మహారాష్ట్రలోని నాగపూర్‌కు చెందిన సమీరా ఫాతిమా 'దోపిడీ దుల్హాన్'గా పేరుగాంచింది. మ్యాట్రిమోనియల్ వెబ్‌సైట్‌లో నమోదైన ముస్లిం వర్గానికి చెందిన ధనవంతులు, వివాహిత పురుషులను ఆమె లక్ష్యంగా చేసుకున్నది. ఫేస్‌బుక్, వాట్సాప్ ద్వారా వారితో పరిచయం పెంచుకున్నది. తన దీన పరిస్థితిని వివరించి వారి సానుభూతి పొందేది.కాగా, గత 15 ఏళ్లలో సమీరా ఫాతిమా ఎనిమిది మందిని పెళ్లాడింది. ఆ తర్వాత తన ముఠాతో కలిసి వారిని బెదిరించి బ్లాక్‌మెయిల్ చేసి లక్షల్లో డబ్బులు దోచుకున్నది. ఒక భర్త నుంచి రూ.50 లక్షలు, మరొకరి నుంచి రూ.15





లక్షలు వసూలు చేసింది. రిజర్వ్ బ్యాంక్‌కు చెందిన సీనియర్ అధికారి కూడా ఆ మహిళ చేతిలో మోసపోయిన బాధితుల జాబితాలో ఉన్నాడు.మరోవైపు మోసపోయిన మాజీ భర్తలు సమీరా ఫాతిమాపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో ఆమెపై పలు కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఒకసారి గర్భవతిగా పేర్కొంటూ పోలీస్ అరెస్ట్ నుంచి ఆమె తప్పించుకున్నది. తాజాగా 9వ వ్యక్తిని పెళ్లాడేందుకు సమీరా ప్రయత్నిస్తున్నది. అయితే జూలై 29న నాగపూర్‌లోని ఒక టీ షాప్ వద్ద ఆమె ఉన్నట్లు పోలీసులకు సమాచారం అందింది. దీంతో అక్కడకు వెళ్లి ఆ మహిళను అరెస్ట్ చేశారు. ఆమెపై అందిన ఫిర్యాదులపై దర్యాప్తు చేస్తున్నట్లు పోలీస్ అధికారి వెల్లడించారు.

# సీఎం రేవంత్ రెడ్డికి 'కాళేశ్వరం' నివేదిక





తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

**-అందజేసిన భట్టి, ఉత్తమ్, పొంగులేటి**
**-బీసీ రిజర్వేషన్ల తరహాలోనే అధ్యయనానికి ప్రత్యేక కమిటీ**
**-4న క్యాబినెట్‌కు 'యాక్షన్' రిపోర్టు**

హైదరాబాద్, ప్రజా స్వేచ్ఛ

కాళేశ్వరం న్యాయ విచారణ కమిషన్ నివేదికను ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డికి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, నీటిపారుదల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్ కుమార్‌రెడ్డి, సమాచార, రెవెన్యూ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అందజేశారు. శుక్రవారం హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్ నివాసంలో సీఎంను కలిసి మంత్రులు పీసీ ఘోష్ కమిషన్ నివేదికను సమర్పించారు. కాళేశ్వరం బ్యారేజీల్లో అవకతవకలు, అవినీతి, ఇతర అంశాలపై జస్టిస్ పీసీ ఘోష్ న్యాయ విచారణ చేసిన సంగతి తెలిసిందే. సంబంధిత నివేదికను గురువారం నీటిపారుదల శాఖ కార్యదర్శి రాహుల్ బొజ్జాకు చైర్మన్ ఘోష్ అందజేశారు. ఆ నివేదిక శుక్రవారం సీఎంకు చేరింది. ఈ సందర్భంగా నివేదికపై సీఎం రేవంత్ రెడ్డితో మంత్రులు, సీఎస్ రామకృష్ణారావు సమగ్రంగా చర్చించారు.

**అధ్యయనానికి కమిటీ**

కాళేశ్వరంపై పీసీ ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదికను పూర్తిస్థాయిలో అధ్యయనం చేసి చర్యలకు సిఫారసు చేసేందుకు ప్రత్యేకంగా ప్రభుత్వం ఒక కమిటీని ఏర్పాటు చేసింది. ఇందులో నీటిపారుదల శాఖ కార్యదర్శి, జీఏడీ కార్యదర్శి, న్యాయశాఖ కార్యదర్శిని సభ్యులు సీఎం రేవంత్‌రెడ్డి నియమించారు. పూర్తిస్థాయి పరిశీలన అనంతరం ఈ నెల 4న ప్రభుత్వానికి యాక్షన్ రిపోర్టును సమర్పిస్తారు. క్యాబినెట్‌లో ఈ విషయమై చర్చించి సారాంశాన్ని క్యాబినెట్‌కు తెలియజేశారు. అక్కడ మంత్రుల అభిప్రాయాలు, చట్టం, నీటిపారుదల శాఖ నిబంధనల మేరకు చర్యలు తీసుకోనున్నట్టు సమాచారం. బీసీ రిజర్వేషన్ల విషయంలోనూ షమీమ్ అక్తర్ నివేదికపై అధ్యయనం చేసిన అనంతరమే అసెంబ్లీలో బిల్లును ఆమోదించి రాష్ట్రపతికి పంపారు. ఇప్పుడు కాళేశ్వరం నివేదిక విషయంలోనూ రాష్ట్ర మంత్రివర్గంలో చర్చించిన అనంతరం అసెంబ్లీలోనూ చర్చకు పెట్టే అవకాశం ఉంది. అప్పుడు నివేదికలోని సారాంశం ఆధారంగా ఐఏఎస్‌లతో కూడిన త్రిసభ్య కమిటీ చేసే సిఫారసులను చర్యల రూపంలోకి మార్చాలని ప్రభుత్వం భావిస్తున్నది.

**అన్ని రకాల వైఫల్యాలు**

కాళేశ్వరం బ్యారేజీల నిర్మాణంలో అన్ని రకాల వైఫల్యాలు జరిగాయనీ, దీనికి కిందిస్థాయి నుంచి ఉన్నతస్థాయి వరకు పలువురు కారణమని పీసీ ఘోష్ కమిషన్ నివేదికలో స్పష్టం చేసినట్టు తెలిసింది. వ్యవస్థలు కాకుండా వ్యక్తుల ఇష్టానుసారం ప్రాజెక్టు పనులు జరిగాయనీ, ఉన్నతస్థాయిలో వచ్చిన ఒత్తిడికి మార్గదర్శకాలకు విరుద్ధంగా నిర్ణయాలు తీసుకున్నారని నివేదికలో తెలిపినట్టు సమాచారం. ఆర్థిక అవకతవకలు జరిగాయనీ, ఇలా పలు అంశాలను కాళేశ్వరం న్యాయ విచారణ నివేదికలో పేర్కొన్నట్టు తెలిసింది. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలకు సంబంధించి డీపీఆర్ తయారీ మొదలుకొని మేడిగడ్డ బ్యారేజీ కుంగడం, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల్లో సీపేజీల వరకు ఎప్పుడు ఏం జరిగిందనే విషయాలను రికార్డుల ఆధారంగా ఎక్కడ, ఎవరు బాధ్యులన్నది వివరంగా నివేదికలో తెలియజేసినట్టు విశ్వసనీయవర్గాల సమాచారం.

**ఆ మేరకే చర్యలు**

పీసీ ఘోష్ నివేదికను 650 పేజీలతో సమర్పించారు. ఇందులో ఘోష్ కమిషన్ అంశాల వారీగా బాధ్యులు ఎవరనే సంగతులను కూడా నివేదికలో పొందుపరిచినట్టు సమాచారం. ఒత్తిడికి లొంగి వ్యవస్థల నిబంధనల ప్రకారం కాకుండా వ్యక్తుల ఇష్టానుసారం కాళేశ్వరం ప్రాజెక్టులోని బ్యారేజీలను నిర్మించారనీ, కనీస మార్గదర్శకాలను పట్టించుకోలేదని నివేదికలో పేర్కొన్నారనే ప్రచారం జలసౌధలో జరుగుతున్నది. ఇప్పటికే దాదాపు 40 మందికి పైగా అధికారులను గుర్తించారు. వాళ్లపై చర్యలు సైతం తీసుకున్నారు. ఇప్పుడిక పూర్తిస్థాయి చర్యలకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమవుతున్నది. ఒకవేళ గత ప్రభుత్వంలోని కీలక నేతలను రేవంత్ సర్కారు కేసులు పెట్టి అరెస్ట్ చేస్తే, రాష్ట్ర రాజకీయాల్లో పెనుమార్పులు చోటుచేసుకునే అవకాశం కల్పిస్తున్నది.

# గొర్రెలు మేకలకు నీలి నాలుక వ్యాధి టీకా వేయించాలి

**-రంగారెడ్డి జిల్లా పశువైద్యాధికారి డాక్టర్ మధుసూదన్ రావు**
**-మల్కారంలో "నీలి నాలుక వ్యాధి " టీకా ప్రారంభం**
**-ఈనెల 9 వ తేదీ వరకు కార్యక్రమం**



శంషాబాద్ , ప్రజా స్వేచ్ఛ

గొర్రెలు, మేకలకు పెంపకం దారులు నీలి నాలుక వ్యాధి టీకా తప్పకుండా వేయించాలని రంగారెడ్డి జిల్లా పశువైద్య అధికారి డాక్టర్ మధుసూదన్ రావు అన్నారు. ఈ నెల 1-9 తేదీ వరకు శంషాబాద్ మండలంలో ఉచితంగా గొర్రెలు మేకలకు నీలి నాలుక వ్యాధి టీకా కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా శుక్రవారం మండల పరిధిలోని మల్కారం గ్రామంలో గొర్రెలు మేకలకు టీకా వేసి కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాతావరణ మార్పుల కారణంగా మూగజీవాలకు సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశం ఉందని అన్నారు. అవి మృత్యువాత పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. గొర్రెలు మేకలకు ఏ రకమైన అనా రోగ్యకరమైన ఇబ్బందులు ఏర్పడినా వెంటనే పశువైద్యాధికారులను సంప్రదించి వైద్యం అందించాలని సూచించారు. మండల పశు వైద్యాధికారి డాక్టర్ జి. శేఖర్ మాట్లాడుతూ మల్కారం గ్రామంలో 877 గొర్రెలు, మేకలకు తొలి రోజు టీకాలు వేయడం జరిగిందని తెలిపారు. మిగతా పెంపకం దారులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు . ఈ కార్యక్రమంలో ఎల్ ఎస్ ఏ సంపత్ , ఓఎస్ లు దానయ్య ఎండి . హాజీ, గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం మల్కారం గ్రామ అధ్యక్షుడు ఇ. శ్రీశైలం, ఇ. నర్సింహ సిహెచ్. బాల్ రాజ్ కె . కొమురయ్య ఇ. అంజయ్య ఇ. మల్లయ్య ఇ. రాములు ఇ. కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ ఉప వర్గీకరణ రోస్టర్ విధానమును పున సమీక్షించాలి

**-ఎడ్ల లింగస్వామి**



యాదాద్రి భువనగిరి జిల్లా, ప్రజా స్వేచ్ఛ

ఎస్సీ ఉప వర్గీకరణ రోస్టర్ విధానమును పున సమీక్షించాలని మాల మహానాడు నాయకులు డిమాండ్ చేశారు. ఎస్సీ ఎస్టీ ఉప వర్గీకరణ చేసుకోవచ్చంటూ సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన రోజును విద్రోహ దినంగా పాటిస్తూ శుక్రవారం మాల మహానాడు రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపుమేరకు మాల మహానాడు చౌటుప్పల మండల కమిటీ ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన నిర్వహించి ఆర్డీవో కార్యాలయం అధికారికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు మాల మహానాడు నాయకులు మాట్లాడుతూ ఎస్సీ ఉప వర్గీకరణ రోస్టర్ విధానంతో మాలలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని తెలిపారు. ఎస్సీ వర్గీకరణ జీవో రాకముందు ఇచ్చిన అడ్మిషన్ నోటిఫికేషన్, ఉద్యోగ నోటిఫికేషన్ లలో వర్గీకరణ అమలు చేయరాదని డిమాండ్ చేశారు. జనాభా ప్రాతిపదికన ఎస్సీలకు 20 శాతం రిజర్వేషన్లు కల్పించాలని కోరారు. చౌటుప్పల్ మండలంలో రాజీవ్ యువ వికాసం పథకంలో మాలలకు అన్యాయం జరిగిందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు నాయకులు ఎడ్ల లింగస్వామి, సంగం నరసింహ, జువ్వి రఘుపతి, దౌడీ యాదగిరి, ఆవుల గణేష్, తగరం వెంకటేశం, యనమల నాగరాజు, జువ్వి శివ, సాతిరి భానుచందర్, ఆవుల గణేష్, కట్ట శంకర్, మనే కుమార్, గోలి స్వామి, మాద రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## తల్లిపాల వల్ల కలిగే ప్రయోజనాలపై ప్రజలకు విస్తృతంగా ప్రచారం చేయండి



వనపర్తి జిల్లా , ప్రజా స్వేచ్ఛ

తల్లిపాల వల్ల కలిగే ప్రయోజనాలపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు.ఆగస్టు 1 నుంచి 7 వరకు నిర్వహిస్తున్న ప్రపంచ తల్లిపాల ఉత్సవాలు కార్యక్రమం సందర్భంగా శుక్రవారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో పెబ్బేరు ప్రాథమిక ఆసుపత్రిలోని వెల్నెస్ సెంటర్ లో ఏర్పాటు చేసిన ప్రపంచ తల్లిపాల ఉత్సవాలు కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు.బిడ్డ పుట్టిన తర్వాత 6 నెలల వరకు తల్లిపాలు ఖచ్చితంగా తాపాలని, తల్లిపాలు తాగిన బిడ్డ జీవితాంతం బలంగా ఆరోగ్యంగా ఉంటాడని కలెక్టర్ మహిళలకు విచారించారు. తల్లిపాలు తగిన వ్యక్తికి రోగనిరోధక శక్తి ఎక్కువగా ఉంటుందని, ఎన్నో వ్యాధుల బారిన పడకుండా రక్షణ పొందుతాడని చెప్పారు. అందువల్ల పిల్లలకు డబ్బా పాలు కాకుండా తల్లి పాలను తాపాలని సూచించారు.తల్లిపాల గొప్పతనాన్ని, తల్లిపాలు చేసే మేలును ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు.జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. శ్రీనివాసులు మాట్లాడుతూ బిడ్డ పుట్టాక గంట వ్యవధిలో ఖచ్చితంగా తల్లిపాలు తాపాలని, గంట లోపు వచ్చే పాలను ముర్రు పాలు అంటారని ముర్రు పాలు అమృతంతో సమానమని చెప్పారు. పాప పడుకున్నప్పుడు పాలు ఎట్టి పరిస్థితుల్లోనూ తాపవద్దని, బిడ్డకు పాలు ఏ విధంగా పట్టాలి అనేది డాక్టర్ డెమో చూపించారు. తల్లిపాల వల్ల కలిగే ప్రయోజనాలను మహిళలకు వివరించారు.జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా శ్రీనివాసులు, ప్రోగ్రాం ఆఫీసర్లు డా సాయినాథ్ రెడ్డి, డా. పరిమళ, మెడికల్ ఆఫీసర్, ఇతర సిబ్బంది, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన ఎమ్మెల్యే మేఘారెడ్డి



వనపర్తి జిల్లా , ప్రజా స్వేచ్ఛ

పెద్దమందడి మండలం దొడగుంటపల్లి గ్రామానికి చెందిన ముదిరాజ్ సంఘం గ అధ్యక్షుడు తెలుగు జంగం నాగన్న సతిమణి రాములమ్మ శుక్రవారం తెల్లవారు జామున గుండెనొప్పితో మృతి చెందింది.

విషయం తెలుసుకున్న వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి వారి కుటుంబ సభ్యులకు తక్షణ సహాయంగా మేఘన్న ఆత్మీయ భరోసా ద్వారా రూ 5000 తన పిఎం గోపాల్ ద్వారా మృతురాలి భర్త నాగన్న కు అందజేశారు

కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ నాయకులు సుదర్శన్, ముదిరాజ్ సంఘం నాయకులు కృష్ణయ్య, తిరుపతి, నిరంజన్, టైలర్ కుర్మయ్య, మాజీ ఎంపిటిసి బాలప్ప, సైదులు, డి కృష్ణయ్య, వెంకయ్య, రాములు, పెద్దమందడి నాగభూషణం, బుద్ధారం శేఖర్, నిలేందర్ తదితరులు పాల్గొన్నారు

## మీనాక్షి నటరాజన్ పాదయాత్రను విజయవంతం చేయాలి..

**బిసీడ్స్ కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ సుంకేట అన్వేష్ రెడ్డి..**



ఆర్మూర్, ప్రజా స్వేచ్ఛ

ఎఐసిసి రాష్ట్ర ఇన్చార్జి మీనాక్షి నటరాజన్,టిపిసిసి రాష్ట్ర అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఆలూర్ నుంచి ఆర్మూర్ వరకు చేపడుతున్న పాదయాత్రలో కాంగ్రెస్ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని సీడ్స్ కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ సుంకేట అన్వేష్ రెడ్డి చెప్పారు.ఆర్మూర్ పట్టణంలోని సీడ్స్ కార్యాలయంలో శుక్రవారం పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో చేపట్టిన సంక్షేమ,అభివృద్ధి పథకాలను ఈ పాదయాత్రలో వివరిస్తారన్నారు.10 కిలోమీటర్లు సాగే ఈ పాదయాత్రలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలతో పాటు వివిధ వర్గాల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.ఈ పాదయాత్రలో పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క,ఎమ్మెల్యేలు సుదర్శన్ రెడ్డి,భూపతి రెడ్డి, నియోజకవర్గ ఇన్చార్జులు, కార్పొరేషన్ల చైర్మన్లు,రాష్ట్ర, జిల్లా నాయకులు పాల్గొంటారన్నారు.ఈ పాదయాత్రలో వివిధ వర్గాల వారిని కలిసి వారి సమస్యలు తెలుసుకుంటారని చెప్పారు. కాబట్టి కాంగ్రెస్ నాయకులు ఆయా గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని ఆయన కోరారు.

## జనహిత పాదయాత్ర రూట్ ని పరిశీలించిన కాంగ్రెస్ నాయకులు..






**ఆర్మూర్, ప్రజా స్వేచ్ఛ**

ఆర్మూర్ నియోజకవర్గంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్,రాష్ట్ర పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ కొనసాగించనున్న పాదయాత్ర రూట్ ను ఎమ్మెల్సీ రాష్ట్ర బల్మూరి వెంకట్,జిల్లా అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి,ఆర్మూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ వినయ్ కుమార్ రెడ్డి, మారా చంద్రమోహన్ రెడ్డి శుక్రవారం పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాదయాత్ర ఆర్మూర్ నియోజకవర్గంలో ఆలూరు గ్రామంలో మొదలై గగ్గుపల్లి,ఇస్సాపల్లి, సుభాష్ నగర్,ఆర్మూర్ పట్టణంలోని ఆలూరు రోడ్డు కాశి హనుమాన్ వీధి,జెండా గల్లి, గోల్ బంగ్లా మీదుగా పాదయాత్ర కొనసాగుతుందని పట్టణంలోని పాత బస్టాండ్ లో బహిరంగ సభను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్మూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ సాయి బాబా గౌడ్,ఆర్మూర్ మాజి మునిసిపల్ చైర్మన్ పండిత్ పవన్,మాజి వైస్ చైర్మన్ లింగ గౌడ్,మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ జీవన్,కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఖాందేశ్ శ్రీనివాస్,రవికాంత్ రెడ్డి,ముక్కెర విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## 2 లక్షల ఎల్ ఓ సి అందజేత..

**ఆర్మూర్, ప్రజా స్వేచ్ఛ**



ఏర్గట్ల మండలం తాళ్ళరాంపూర్ గ్రామానికి చెందిన గుండు గంగాధర్ అధిక ఆంటిబయోటిక్స్ తొ బాధపడుతూ చికిత్స కొరకు నిమ్స్ హాస్పటల్ లో చేరారు. ఈ విషయాన్ని గ్రామ కాంగ్రెస్ నాయకులు బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ విన్నవించగా ఆయన వెంటనే స్పందించి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి 2,00,000 లక్షల ఎల్ ఓ సి ని అందించడం జరిగింది.ఆపద సమయంలో ఆదుకున్న ముత్యాల సునీల్ కుమార్ కి వారి కుటుంబ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## తెలంగాణ గిరిజన గురుకుల మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినీల పథకాల ప్రభంజనం



**దేవరకొండ / ప్రజా స్వేచ్ఛ**

దేవరకొండ పట్టణం లో గల తెలంగాణ గిరిజన గురుకుల మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినిలు నల్లగొండలో జరిగిన జిల్లా స్థాయి యోగా పోటీలు పాల్గొని తన ప్రతిభ చాటారని తెలంగాణ మహిళ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం హరిప్రియ శుక్రవారం తెలియజేశారు. విద్యార్థినిలు కళాశాలలో చదువుతూ ఆటలలో కూడా తన ప్రతిభను కనబరచడం సంతోషంగా ఉందని అన్నారు. మా కళాశాల విద్యార్థినీలు బంగారు, సిల్వర్ పతకాలు సాధించడం కళాశాలకు గర్వకారణమని, కళాశాలకు మంచి పేరు తీసుకురావడం జరిగిందని అందుకు విద్యార్థినీలకు శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని ప్రిన్సిపాల్ అన్నారు. బంగారు పతకాలు సాధించిన విద్యార్థినీలు బి శివాని సీనియర్ రంగంలో ఆర్ సుమలత ఆర్ సుభాని ఆర్ సౌజన్య ఆర్ శ్రావణి బి సంధ్య ఎస్ సౌజన్య ఆర్ శ్రావణి, జూనియర్ రంగంలో సిల్వర్ పథకాలు ఏ నందిని సిల్వర్ పథకం సాధించారు. సీనియర్ రంగంలో మంచి ప్రతిభను కనబరిచిన ముగ్గురు విద్యార్థినీలు రాష్ట్ర స్థాయి స్థాయిలో జరగబోయే కాంపిటీషన్స్ అదిలాబాదులో 6,7 తారీకులలో జరగబోయే పోటీలలో పాల్గొంటారని జూనియర్ ఆరుగురు విద్యార్థినీలు రాష్ట్రస్థాయిలో ఎంపికయ్యారని కళాశాల ప్రిన్సిపాల్ అన్నారు. వైస్ ప్రిన్సిపాల్ శ్వేత మహేశ్వరి అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యానవనాల సాగు పై రైతులకు శిక్షణ






**కురవి: ప్రజా స్వేచ్ఛ...**

శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం లోని జె.వి.ఆర్. ఉద్యాన పరిశోధన స్థానం, మల్యాల ఆధ్వర్యంలో శుక్రవారం మల్యాల లో షెడ్యూల్డ్ కులాల రైతులకు "షెడ్యూల్డ్ కులాల ఉప ప్రణాళిక ఆర్థిక సౌజన్యంతో" ఉద్యాన పంటల సాగుపై శిక్షణ కార్యక్రమం,పండ్ల మొక్కల వితరణ కార్యక్రమం నిర్వహించబడింది. మొదటగా శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం వారు సూత్రీకరించిన " మిరపలో నల్ల తామర పురుగుల సమగ్ర యాజమాన్యం" పై కర పత్రికను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా వ్యవసాయ అధికారి శ్రీమతి విజయనిర్మల మాట్లాడుతూ.. రైతులు పంట మార్పిడి చేయాలని, ఎరువుల వాడకం తగ్గించి, సహజ వ్యవసాయాన్ని అవలంబించాల్సిన అవసరం ఉందని, క్రమం తప్పకుండా రైతు వేదికలలో ప్రసారం చేస్తున్న శాస్త్రవేత్తల సలహాలను పాటించి పంట దిగుబడులు పెంచుకోవాలని తెలియజేశారు. జిల్లా ఉద్యాన పట్టు పరిశ్రమ అధికారి జినుగు మరియన్న మాట్లాడుతూ...ఆయిల్ పామ్ పంట సాగు విధానం, ప్రభుత్వ సబ్సిడీ వివరాలు, కోకో సాగు అవకాశాలు, ఆయిల్ పామ్ పంట సాగుతో వచ్చే లాభాల గురించి



రైతులకు అవగాహన కల్పించారు. రైతులు ఆయిల్ పామ్ సాగు కోసం ఇస్తున్న ప్రభుత్వ రాయితీలను వినియోగించుకోవాల్సిందిగా తెలియజేశారు. జేవిఆర్ ఉద్యాన పరిశోధన స్థానం శాస్త్రవేత్త ,అధిపతి కత్తుల నాగరాజు వర్షాకాలం సాగుకు అనువైన అధిక దిగుబడి నిచ్చే కూరగాయ రకాల గురించి వివరిస్తూ, రైతులు మిరప తోటల సాగులో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, మేలైన యాజమాన్య పద్ధతులు గురించి రైతులకు వివరించారు. కొత్త మామిడి తోటల ఏర్పాటు లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి రైతులకు వివరించారు. కె.వి. కే ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ క్రాంతి కుమార్ ఉద్యాన పంటలలో ఎరువుల యాజమాన్యం, మట్టి పరీక్షల ఆవశ్యకత గురించి రైతులకు సూచనలు చేశారు. అదేవిధంగా పంట కోత అనంతరం పంట అవశేషాలను కాల్చకూడదని, భూసారం కాపాడుకోవాలని తెలియజేశారు. శాస్త్రవేత్త డాక్టర్ ప్రశాంత్ మాట్లాడుతూ మిరపను ఆశించే తెగుళ్ల కీటకాల సమగ్ర నివారణ గురించి రైతులకు వివరించారు. యూనివర్సిటీ సూత్రీకరించిన సమగ్ర యాజమాన్య పద్ధతులను అవలంబిస్తే మిరపలో చీడపీడలను సమర్ధవంతంగా అరికట్టవచ్చని తెలియజేశారు. కె వి కే శాస్త్రవేత్త శ్రీమతి సుహాసిని మాట్లాడుతూ మామిడి, ఆయిల్ ఫామ్ తోటలలో అంతర పంటలుగా కూరగాయలు సాగు చేసే విధానాన్ని కూలంకషంగా రైతులకు వివరించారు. అనంతరం మల్యాల ఉద్యాన కళాశాల టీచింగ్ అసోసియేట్స్ డాక్టర్ పరమేశ్వర్, డాక్టర్ అశోక్ పండ్లు, కూరగాయలలో విలువ ఆధారిత ఉత్పత్తుల తయారీ గురించి రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మేలైన యాజమాన్య పద్ధతులు పాటిస్తూ అధిక దిగుబడులను సాధించిన పలువురు రైతులను శాస్త్రవేత్తలు అధికారులు సన్మానిస్తూ, రైతులందరికీ వీరు ఆదర్శప్రాయం అని కొనియాడారు. కార్యక్రమంలో శిక్షణ కార్యక్రమం హాజరైన రైతులందరికీ మామిడి మొక్కలను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు, జిల్లా వ్యవసాయ,ఉద్యాన అధికారులు, హెచ్.ఆర్.ఎస్. శాస్త్రవేత్తలు, కె.వి.కె శాస్త్రవేత్తలు తదితరులు పాల్గొన్నారు...

# ప్రజా భద్రత -పోలీసు బాధ్యత

**మహబూబ్నగర్ , ప్రజా స్వేచ్ఛ**

జిల్లా ఎస్పీ శ్రీమతి డి.జానకి, ఐపీఎస్ ఆదేశాల మేరకు మహబూబ్ నగర్ 2టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ట్యాక్సీ స్టాండ్ ఏరియాలో ప్రజా భద్రత - పోలీసు బాధ్యత కార్యక్రమం నిర్వహించారు.టూ టౌన్ ఇన్స్పెక్టర్ మహమ్మద్ ఇజాజుద్దీన్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పట్టణ ప్రజలు డ్రైవర్లతో సిఐ మమేకమై సుదీర్ఘంగా మాట్లాడారు. స్కూళ్ళు కాలేజీలు గ్రామాలు, పట్టణాలు, మారుమూల ప్రాంతాలలోని ప్రజలకు పోలీసు సేవలను మరింత చేరువ చేయడం, చట్టాలపై అవగాహన కల్పించడం, నేరాల నివారణకు ప్రజలను చైతన్యవంతం చేయడం వంటి అంశాలపై వివరంగా వెల్లడించారు.పోలీసుల ఉనికి మీ భద్రత కోసం" చట్టపరంగా జీవించే వారికి భయపడాల్సిన అవసరం లేదు.వర్గాలుగా విడిపోయి గొడవలు పెట్టడం సమాజ అభివృద్ధికి ఆటంకం.రౌడీషీటర్లు, సస్పెక్ట్ షీటర్లు అన్నివేళలా పోలీసు రికార్డులో ఉంటారు - ఇది జీవితాంతం మచ్చ.ఎన్నికల సమయంలో గందరగోళం సృష్టించే వారిపై కఠిన చర్యలు - బైండోవర్ తప్పదు.కేసుల్లో ఇరుక్కుంటే ఉద్యోగాలు, పాస్‌పోర్ట్, విదేశీ అవకాశాలపై ప్రతికూల ప్రభావం పడుతుంది.మహిళల పట్ల గౌరవం తప్పనిసరి - వేధింపులపై శిక్షలు తీవ్రంగా ఉంటాయి.ముఖ్యంగా బాలికలు చదువుకునే వయసులో ప్రేమలు పెళ్ళిళ్ళు




అని మోహ వ్యామొహాలకు లోనై చిన్న చిన్న ఆకర్షణలకు గురై విలువైన జీవితాన్ని, భవిష్యత్తును పాడుచేసుకోవద్దని అన్నారు.మహిళలు విధ్యారినులపై ఎవరైనా వేధింపులకు పాల్పడితే షిటీమ్ కొండంత అండగా ఉంటుంది.సమాచారం ఇచ్చి సహాయం పొందండి అన్నారు.సైబర్ మోసాలకు లొంగకండి, ఆశలకు బలి కాకండి.డ్రగ్స్, గంజాయి, మద్యం, పేకాట - ఇవి జీవితాలను నాశనం చేస్తాయి.

రోడ్డు భద్రత పాటించాలి - మద్యం సేవించి వాహనాలు నడపకండి.ప్రభుత్వ పథకాలను దుర్వినియోగం చేయరాదు-అక్రమ రేషన్ వ్యాపారాలు నేరమే.యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి. వారికి పెద్దలు ఆదర్శంగా ఉండి మహబూబ్ నగర్ జిల్లాను నేర రహిత జిల్లాగా మార్చాలన్న జిల్లా ఎస్పీ శ్రీమతి డి.జానికి IPS సంకల్పాన్ని వివరించారు.ప్రజలతో పోలీసుల భాగస్వామ్యం ద్వారా సమాజ శాంతి భద్రతలు మెరుగుపడతాయని, సమస్యలు ఉన్నచో నిర్భయంగా పోలీసులను ఆశ్రయించాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో 2టౌన్ ఎస్ఐ నరేందర్ రెడ్డి ఎఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ సిబ్బంది .పట్టణ ప్రజలు డ్రైవర్లు సురక్ష పోలీసు కళాబృందం సభ్యులు డి.రాములు, బి.జగదీశ్, బాలరాజు AHTU, షి టీమ్ సభ్యులు,పాల్గొన్నారు.

# అంజయ్య ఆశయాలను సాధించాలి.

**-డబ్బికార్ మల్లేష్**

**-అంజయ్య చిత్రపటానికి పూలమాలవే శనివాళ్లు అర్పించిన సిఐటియు నాయకులు**

**మిర్యాలగూడ ,ప్రజా స్వేచ్ఛ**

కామ్రేడ్ నకిరేకంటి అంజయ్య ఆశయాలను సాధించాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్ కోరారు. శుక్రవారం స్థానిక సిపిఎం కార్యాలయంలో సీఐటీయూ నాయకులు నకిరేకంటి అంజయ్య వర్ధంతి సభ నిర్వహించారు. అంజయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంజయ్య నిరంతరం కార్మికుల కోసం పోరాటాలు చేశారని, వారి హక్కులు, సంక్షేమం కోసం అనేక ఉద్యమాలు చేశారని గుర్తు చేశారు. హమాలీ కార్మికుడిగా ఎఫ్ సి ఐ లో హమాలీల ఐక్యతకు కృషి చేశారని చెప్పారు. కార్మికులను సంఘటితం చేసి సంఘాల నిర్మాణం కోసం ఆయన ఎంతో కృషి చేశారని చెప్పారు. అదేవిధంగా సిపిఎం పార్టీ




బలోపేతంకు కృషి చేశారన్నారు. కార్యకర్తలకు, కార్మికులకు నిరంతరం అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కారం చేయటంలో తమ వంతు పాత్ర పోషించారన్నారు. ఆయన ఆశయ సాధన కోసం కార్యకర్తలు కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు నూకల జగదీష్ చంద్ర, గాదె పద్మ, పట్టణ కమిటీ వన్ టౌన్, టూ టౌన్ కార్యదర్శులు డా. మల్లు గౌతమ్ రెడ్డి, బావాండ్ల పాండు, హమాలీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు తిరుపతి రామ్మూర్తి, బొచ్చు కోటిరెడ్డి, దేశిరాం నాయక్, కోడిరెక్క మల్లయ్య, గోవర్ధనా, అరుణ, ఊర్మిళ, పులమ్మ, రమేష్, బి ఎం నాయుడు, ఏసు, వజీర్, వెంకటయ్య, రామారావు తదితరులు పాల్గొన్నారు.

# బిజినెస్

## పెరిగిన భారత్ ఫారెక్స్ నిల్వలు..

**బంగారం నిల్వలు ఎన్ని బిలియన్లకు చేరాయంటే..?**



జులై 25తో ముగిసిన వారంలో భారతదేశ విదేశీ మారక నిల్వలు 2.703 బిలియన్లు పెరిగి 698.192 బిలియన్లకు చేరుకున్నాయని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తెలిపింది. గత వారంలో నిల్వలు 1.183 బిలియన్లు తగ్గి 695.489 బిలియన్లకు పడిపోయాని పేర్కొంది. విదేశీ మారక ద్రవ్య ఆస్తులు 588.926 బిలియన్లకు పెరిగాయి. ఆర్‌బీఐ డేటా ప్రకారం.. విదేశీ మారక ద్రవ్య నిల్వల్లో ప్రధాన భాగమైన విదేశీ మారక ద్రవ్య ఆస్తులు 1.316 బిలియన్లు పెరిగి 588.926 బిలియన్లకు చేరుకున్నాయి. ఈ వారంలో బంగారం నిల్వలు 1.206 బిలియన్లు పెరిగి 85.704 బిలియన్లకు చేరుకున్నాయని ఆర్‌బీఐ తెలిపింది. స్పెషల్ డ్రాయింగ్ రైట్స్ (SDR) 126 మిలియన్ డాలర్లు పెరిగి 18.809 బిలియన్లకు చేరుకున్నాయని సెంట్రల్ బ్యాంక్ తెలిపింది. అంతర్జాతీయ ద్రవ్య నిధి (IMF) లో భారతదేశం రిజర్వ్ స్థానం 55 మిలియన్ డాలర్లు పెరిగి 4.753 బిలియన్ డాలర్లకు చేరుకుంది.

## నష్టాల్లో ముగిసిన సూచీలు.. సెన్సెక్స్ 81వేల దిగువకు సెన్సెక్స్..

దేశీయ స్టాక్ మార్కెట్లు వరుసగా మూడోరోజు నష్టాల్లో ముగిశాయి. సెన్సెక్స్ 585 పాయింట్లు పతనం కాగా.. నిఫ్టీ 203 పాయింట్లు పతనమైంది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్‌పై విధించిన సుంకాల నేపథ్యంలో మార్కెట్ల పతనం కొనసాగుతోంది. అమెరికా సుంకాల అమలును మరో వారం పొడిగించిన నేపథ్యంలో మార్కెట్‌ల నష్టాల్లో మొదలైంది. చివరి వరకు కోలుకోలేకపోయింది. క్రితం సెషన్‌తో పోలిస్తే సెన్సెక్స్ 81,074.41 పాయింట్ల వద్ద నష్టాల్లో మొదలైంది. ఇంట్రాడేలో 81,317.51 పాయింట్ల గరిష్టానికి చేరిన సెన్సెక్స్.. అత్యల్పంగా 80,495.57



కనిష్టానికి తగ్గింది.చివరకు 585.67 పాయింట్ల నష్టంతో 80,599.91 వద్ద ముగిసింది. నిఫ్టీ సైతం 203 పాయింట్లు పతనమై.. 24,565.35 వద్ద ముగిసింది. ట్రేడింగ్‌లో దాదాపు 1264 షేర్లు లాభపడగా.. 2582 షేర్లు పతనమయ్యాయి. నిఫ్టీలో సన్ ఫార్మా, డాక్టర్ రెడ్డీస్ ల్యాబ్స్, అదానీ ఎంటర్‌ప్రైజెస్, టాటా స్టీల్, సిప్లా నష్టపోయాయి. లాభపడిన వాటిలో ట్రెంట్, ఆసియన్ పెయింట్స్, హీరో మోటోకార్ప్, హెచ్‌యూఎల్, నెస్లే ఉన్నాయి. ఎఫ్‌ఎంసీజీ మినహా, అన్ని ఇతర రంగాల సూచీలు ఆటో, రియాల్టీ, ఫార్మా, ఐటీ, మెటల్, ఆయిల్ అండ్ గ్యాస్, పీఎస్‌యూ బ్యాంక్, టెలికాం 0.5–2 శాతం క్షీణించి నష్టాల్లో ముగిశాయి. బీఎస్ఈ మిడ్‌క్యాప్ ఇండెక్స్ 1.3 శాతం, స్మాల్‌క్యాప్ ఇండెక్స్ 1.6 శాతం దాకా తగ్గాయి.

## స్వల్పంగా తగ్గిన బంగారం ధరలు

భారత్‌లో 24 క్యారెట్ బంగారం ధర ప్రస్తుతం లక్ష మార్కుకుపైనే ఉంది. గుడ్ రిటర్న్ వెబ్‌సైట్ ప్రకారం, భారత్‌లో నేటి బంగారం ధరలు నిన్నటితో పోలిస్తే స్వల్పంగా తగ్గాయి. ప్రస్తుతం దేశంలో (ఆగస్టు 1) 24 క్యారెట్ 10 గ్రాముల బంగారం ధర రూ.1,00,020గా ఉంది (Gold Rates on 2025 Aug 1). ఇక 22 క్యారెట్ 10 గ్రాముల బంగారం ధర రూ.9,1690గా, 10 గ్రాముల 18 క్యారెట్ బంగారం ధర రూ.75,020గా ఉంది. ఇక కేజీ వెండి ధర కూడా నిన్నటితో పోలిస్తే రూ.100 మేర రూ.1,14,900కు చేరుకుంది. 10 గ్రాముల ప్లాటినం ధర నిన్నటితో పోలిస్తే రూ.1,420 మేర తగ్గి రూ.37,730కు చేరుకుంది.

వివిధ నగరాల్లో బంగారం (24కే, 22కే, 18కే) ఇవీ

చెన్నై: రూ.1,00,020 రూ.91,690 రూ.75,640
ముంబయి: రూ.1,00,020 రూ.91,690 రూ.75,020



ఢిల్లీ: రూ.1,00,170బీ –రూ.91,840–రూ.75,140
కోల్‌కతా: రూ..1,00,020– రూ..91,690–రూ.75,020
బెంగళూరు: రూ.1,00,020– రూ.91,690–రూ.75,020
హైదరాబాద్: రూ.1,00,020–రూ.91,690–రూ.75,020
కేరళ: రూ.1,00,020– రూ.91,690–రూ.75,020
పుణె: రూ.1,00,020–రూ.91,690–రూ.75,020
వడోదర: రూ.1,00,070 రూ.91,740 రూ.75,060
అహ్మదాబాద్: రూ.1,00,070 రూ.91,740 రూ.75,060

**వివిధ నగరాల్లో కిలో వెండి ధరలు ఇవీ**

చెన్నై: రూ.1,24,900
ముంబై: రూ.1,14,900
ఢిల్లీ: రూ.1,14,900
కోల్‌కతా: రూ.1,14,900
బెంగళూరు: రూ.1,14,900
హైదరాబాద్: రూ.1,24,900
కేరళ: రూ.1,24,900
పుణె: రూ.1,14,900
వోడదర: రూ.1,14,900
అహ్మదాబాద్: రూ.1,14,900

# స్పోర్ట్స్

## ఈ ఇద్దరికీ ఇదే చివరి అవకాశం..!

**ఫెయిల్ అయితే ఒకరు రిటైర్ అవ్వాల్సిందే..?**

ఓవల్ క్రికెట్ గ్రౌండ్‌లో భారత్, ఇంగ్లాండ్ మధ్య చివరి టెస్ట్ మ్యాచ్ ప్రారంభమైంది. ఈ మ్యాచ్ కోసం టీమ్ ఇండియాలో నాలుగు ప్రధాన మార్పులు చోటు చేసుకున్నాయి. గాయపడిన వికెట్ కీపర్ బ్యాట్స్‌మన్ రిషబ్ పంత్ స్థానంలో ధ్రువ్ జురెల్‌కు అవకాశం ఇచ్చారు. ఫాస్ట్ బౌలర్ జస్‌ప్రీత్ బుమ్రా స్థానంలో ప్రసీద్ కృష్ణకు, శార్దూల్ ఠాకూర్ స్థానంలో కరుణ్ నాయర్‌కు, అన్షుల్ కాంబోజ్ స్థానంలో ఆకాష్ దీప్‌కు అవకాశం ఇచ్చారు. అయితే ముఖ్యంగా కరుణ్ నాయర్, ప్రసిద్ధ్ కృష్ణకు బహుషా ఇదే చివరి అవకాశం అయ్యే ప్రమాదం ఉంది. ఒక వేళ వాళ్లు ఇందులోనూ రాణిచలేకపోతే.కరుణ్ నాయర్ కు చివరి అవకాశం లభించింది. తొలి మూడు మ్యాచ?ల్లో బాగా రాణించకపోవడంతో కరుణ్ 4వ టెస్ట్ మ్యాచ్ కు దూరమయ్యాడు. ఇప్పుడు శార్దూల్ ఠాకూర్ స్థానంలో కరుణ్ ను జట్టులోకి తీసుకున్నారు. కాబట్టి కరుణ్ తన




కెరీర్ ను కాపాడుకోవాలంటే డూ ఆర్ డై మ్యాచ్ అయిన ఓవల్ టెస్ట్ మ్యాచ్ లో మెరవాలి.జట్టు పేసర్ జస్ప్రీత్ బుమ్రా వర్క్‌లోడ్ మేనేజ్‌మెంట్‌లో భాగంగా జట్టుకు దూరంగా ఉన్నాడు. అతని స్థానంలో ప్రసీద్ కృష్ణకు ప్లేయింగ్ ఎలెవన్‌లో స్థానం కల్పించారు. ప్రసీద్ కూడా ఈ సిరీస్‌లో పెద్దగా రాణించలేదు. అందువల్ల అతన్ని కూడా జట్టు నుండి తొలగించారు. కానీ ఇప్పుడు ప్రసీద్‌కు చివరి టెస్ట్‌లో చివరి అవకాశం దొరికింది.గాయం కారణంగా టీం ఇండియా వికెట్ కీపర్ బ్యాట్స్‌మన్ రిషబ్ పంత్ చివరి టెస్ట్‌కు దూరమయ్యాడు. అందువలన ధ్రువ్ జురెల్‌కు అవకాశం లభించింది. ఈ టెస్ట్ సిరీస్‌లో రిషబ్ పంత్ మంచి ఫామ్‌లో ఉన్నాడు, కానీ గాయం కారణంగా అతను జట్టుకు దూరమయ్యాడు. ఇప్పుడు అతనికి జట్టులో స్థానం లభించడంతో ధ్రువ్ జురెల్ బాగా రాణించాల్సి ఉంటుంది. ఈ సిరీస్ మొత్తంలో ఒక్క అవకాశం కూడా దక్కని అతికొద్ది మంది ఆటగాళ్లలో కుల్దీప్ ఒకడు. ఇంగ్లాండ్ జట్టులో ప్రధాన స్పిన్నర్‌గా వచ్చిన కుల్దీప్ బెంచ్ మీద వేచి ఉండటం తప్ప మరేమీ చేయలేకపోయాడు. అతనితో పాటు అభిమన్యు ఈశ్వరన్, అర్ష్‌దీప్ సింగ్ కూడా అవకాశం దక్కకుండా బెంచ్ మీద కూర్చోవాల్సి వచ్చింది. అయితే ఈ మ్యాచ్‌లోనూ రాణించకుంటే కరుణ్ నాయర్ ఇక అంతర్జాతీయ క్రికెట్‌కు రిటైర్మెంట్ ఇవ్వాల్సిందే అనే ప్రచారం జరుగుతోంది.

## విెకెట్ల పండుగ..పచ్చిక పిచ్‌పై పేసర్ల వీరవిహారం

**ఇంగ్లండ్ తొలి ఇన్నింగ్స్ 247 ఆలౌట్**
**నిప్పులు చెరిగిన సిరాజ్, ప్రసిద్ధ్**
**రెండో ఇన్నింగ్స్‌లో భారత్ 75/2**
**ఓవల్‌లో రెండో రోజు 15 వికెట్లు**

పచ్చికతో కూడిన ఓవల్ పిచ్ పేసర్లకు సహకరిస్తుండటంతో భారత్, ఇంగ్లండ్ మధ్య జరుగుతున్న ఐదో టెస్టులో రెండో రోజు ఇరుజట్ల బౌలర్లు వికెట్ల పండుగ చేసుకున్నారు. రెండు జట్ల పేసర్లు 15 (భారత్ 9, ఇంగ్లండ్ 6) వికెట్లు పడగొట్టడంతో సిరీస్ విజేతను తేల్చే నిర్ణయాత్మక టెస్టు రసకందాయకంలో పడింది. గిల్ సేన తొలి ఇన్నింగ్స్‌లో 224 పరుగులకు ఆలౌట్ అవగా బదులుగా ఇంగ్లండ్.. 247 రన్స్‌కు కుప్పకూలింది. భారత పేస్ ద్వయం ప్రసిద్ధ్ కృష్ణ (4/62), మహ్మద్ సిరాజ్ (4/86) నిప్పులు చెరిగారు. జాక్ క్రాలీ (57 బంతుల్లో 64, 14 ఫోర్లు) ధనాధన్ ఇన్నింగ్స్ ఆడగా హ్యారీ బ్రూక్ (64 బంతుల్లో 53, 5 ఫోర్లు, 1 సిక్స్)



రాణించాడు. అనంతరం రెండో ఇన్నింగ్స్‌కు వచ్చిన టీమ్‌ఇండియా.. రెండో రోజు ఆట ముగిసే సమయానికి 18 ఓవర్లలో రెండు వికెట్ల నష్టానికి 75 పరుగులు చేసింది. జైస్వాల్ (49 బంతుల్లో 51 నాటౌట్, 7 ఫోర్లు, 2 సిక్సర్లు) అర్ధ శతకంతో కదం తొక్కాడు. రాహుల్ (7), సాయి (11) ఔట్ అయ్యారు. భారత ఆధిక్యం 52 పరుగులుగా ఉ ంది.

**34 బంతుల్లోనే..**

తొలి రోజు తడబడ్డా సాయి, కరుణ్ (57) పోరాటంతో నిలదొక్కుకున్న భారత్.. రెండో రోజు 34 బంతుల్లో మరో 20 పరుగులు జోడించి చివరి నాలుగు వికెట్లు కోల్పోయింది. అట్కిన్సన్ (5/33), టంగ్ (3/57) ధాటికి భారత లోయరార్డర్ నిలువలేకపోయింది. రెండో రోజు టంగ్ తన రెండో ఓవర్లోనే కరుణ్‌ను వికెట్ల ముందు దొరకబుచ్చుకున్నాడు. ఆ మరుసటి ఓవర్లో అట్కిన్సన్.. వాషింగ్టన్ (26)ను ఔట్ చేశాడు. తన తర్వాతి ఓవర్లో అతడు.. సిరాజ్, ప్రసిద్ధ్‌ను డకౌట్ చేయడంతో భారత ఇన్నింగ్స్ ముగిసింది.

**నాటు కొట్టుడు**

తొలి ఇన్నింగ్స్‌ను ఇంగ్లండ్ ఎప్పట్లాగే దూకుడుగా ఆరంభించింది. ఓపెనర్లు క్రాలీ, డకెట్.. బుమ్రా లేని భారత బౌలింగ్ దళాన్ని చెడుగుడు ఆడుకున్నారు. క్రాలీ అయితే బౌండరీలతో విరుచుకుపడటంతో ఒకదశలో ఇంగ్లండ్ రన్‌రేట్ 7దాకా చేరింది. మరో ఎండ్‌లో డకెట్.. ఆకాశ్ దీప్‌ను లక్ష్యంగా చేసుకుని భారీ షాట్లు ఆడాడు. సిరాజ్ కూడా ప్రభావం చూపకపోవడంతో ఇంగ్లండ్ 12 ఓవర్లకే 92/0గా నిలిచింది. అయితే ఆకాశ్.. 13వ ఓవర్లో డకెట్‌ను ఔట్ చేయడంతో గిల్ సేన ఊపిరి పీల్చుకుంది. ఆకాశ్ బౌలింగ్‌లోనే బౌండరీతో క్రాలీ ఈ సిరీస్‌లో మూడో అర్ధ శతకం పూర్తిచేశాడు.

## రెజ్లర్ల పతక జోరు

**రచన, అశ్వినికి స్వర్ణాలు**
**మోని, కాజల్‌కు రజతాలు**



ఏథెన్స్

గ్రీస్ రాజధాని ఏథెన్స్‌లో జరుగుతున్న అండర్–17 వరల్డ్ రెజ్లింగ్ చాంపియన్‌షిప్స్‌లో భారత యువ రెజ్లర్లు పతకాల పంట పండించారు. గురువారం రాత్రి జరిగిన పలు మ్యాచ్‌లలో రెండు స్వర్ణాలు, రెండు రజతాలు, ఒక కాంస్యం దక్కించుకున్నారు.మహిళల 43 కిలోల విభాగంలో రచన.. 3–0తో హువాంగ్ (చైనా)ను మట్టికరిపించగా 65 కిలోల విభాగంలో అశ్విని సైతం 3–0తో ముఖాయో (ఉజ్బెకిస్థాన్)ను చిత్తు చేసి పసిడి నెగ్గింది. 57 కిలోల విభాగంలో మోని రజతం గెలవగా 73 కిలోల కేటగిరీలో కాజల్ సైతం సిల్వర్ సాధించింది. 49 కిలోల విభాగంలో కోమల్ వర్మ కాంస్యం గెలిచింది.

## వెస్ట్‌జోన్ సారథిగా శార్దూల్



**ముంబై**

వచ్చే నెలలో జరుగబోయే దులీప్ ట్రోఫీలో వెస్ట్‌జోన్ జట్టుకు భారత ఆల్‌రౌండర్ శార్దూల్ ఠాకూర్ నాయకత్వం వహించనున్నాడు. ఈ మేరకు ముంబై, బరోడా, సౌరాష్ట్ర, మహారాష్ట్ర, గుజరాత్ క్రికెట్ అసోసియేషన్‌లతో కూడిన సెలక్షన్ కమిటీ శార్దూల్‌ను సారథిగా నియమించింది. 15 మందితో కూడిన జట్టులో భారత స్టార్ ఆటగాళు యశస్వీ జైస్వాల్, శ్రేయాస్ అయ్యర్, సర్ఫరాజ్ ఖాన్, రుతురాజ్ గైక్వాడ్ వంటి ప్లేయర్లు వెస్ట్ జోన్‌కు ఆడనున్నారు.




# బాక్సాఫీస్‌పై 'కింగ్‌డమ్' దండయాత్ర

## తొలిరోజే రూ.39 కోట్లు..

స్టార్ కథానాయకుడు విజయ్ దేవరకొండ నటించిన కింగ్‌డమ్ చిత్రం గురువారం ప్రేక్షకుల ముందుకు వచ్చి పాజిటివ్ టాక్‌తో దూసుకుపోతుంది. జెర్సీ వంటి ఎమోషనల్ డ్రామా తర్వాత గౌతమ్ తిన్ననూరి స్పై యాక్షన్ జానర్‌లో సినిమా చేయడంతో మూవీపై భారీ అంచనాలు ఏర్పడ్డాయి. అలాగే విజయ్ దేవరకొండ కూడా ఎలాగైన హిట్టు కొట్టాలనే కసితో ఈ సినిమా చేశాడు. అయితే ఈ భారీ అంచనాలతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం మొదటి రోజు వరల్డ్ వైడ్‌గా రూ.39 కోట్ల వసూళ్లను రాబట్టినట్లు చిత్రబృందం ప్రకటించింది. ఈ సందర్భంగా కొత్త పోస్టర్‌ను విడుదల చేసింది.భాగ్యశ్రీ భోర్సే కథానాయికగా నటించిన ఈ చిత్రంలో సత్యదేవ్, మలయాళం నటుడు వెంకీటేశ్ కీలక పాత్రల్లో నటించారు. గౌతమ్ డైరెక్షన్, స్ర్కీన్ ప్లే, అనిరుధ్ బ్యాక్‌గ్రౌండ్ మ్యూజిక్.. విజయ్, సత్యదేవ్ యాక్టింగ్ సినిమాకు ప్లస్ అయ్యాయని కామెంట్లు పెడుతున్నారు.



# మీరు సినిమాలు చేసి ట్రెండ్ అవుతారు ఏమో.. నేను చేయకుండానే ట్రెండ్ అవుతా

విడాకుల తర్వాత సమంత కాన్సన్‌ట్రేషన్ అంతా బాలీవుడ్‌పైనే ఉంది. తెలుగు ఇండస్ట్రీకి రమ్మన్నా రావట్లేదు. పైగా సినిమాల కంటే ఎక్కువగా వెబ్ సిరీస్‌లు మాత్రమే చేస్తున్నారీమే. రెండేళ్ల కింద విజయ్ దేవరకొండ ఖుషీ సినిమాలో నటించాక.. తెలుగులో కనిపించడమే మానేసారు స్యామ్.ప్రస్తుతం ఈమెపై క్రేజీ రూమర్స్ వస్తున్నాయి. కొన్నేళ్లుగా బాలీవుడ్ దర్శకుడు రాజ్ నిడిమూరుతో సమంత డేట్ చేస్తున్నట్లు ప్రచారం జరుగుతుంది. సమంత నటించిన ఫ్యామిలీ మ్యాన్ 2, సిటాడెల్ సిరీస్‌లను తెరకెక్కించిన దర్శకుల్లో రాజ్ ఒకరు.మరో దర్శకుడు . ఈ ఇద్దరూ తెలుగు వాళ్లు. కొన్ని రోజులుగా దర్శకుడు రాజ్ నిడుమూరుతో తరుచూ జంటగా కనిపిస్తున్నారు సమంత. తాజాగా ఒకే కారులో కలిసి కనిపించారు ఈ ఇద్దరూ.ఆ మధ్య ఓ పార్టీలో.. ఆ తర్వాత పికిల్‌బాల్ స్పోర్ట్స్ ఈవెంట్, కామన్ ఫ్రెండ్స్ పార్టీ, మొన్నటికి మొన్న తిరుమలలోనూ కలిసే కనిపించారు రాజ్ సమంత. తాజాగా ముంబైలోని ఓ రెస్టారెంట్ దగ్గర ఒకే కారులో కలిసి వచ్చారు.ప్రస్తుతం స్యామ్ నటిస్తున్న రక్త్ బ్రహ్మాండ్ తెరకెక్కిస్తున్నది రాజ్ డికే ద్వయమే. ఇదంతా చూస్తుంటే తాను సింగిల్ కాదని స్యామ్ హింట్ ఇస్తున్నట్లే అనిపిస్తుంది.

# అదిరిపోయే లుక్‌లో హెబ్బా పటేల్!

బ్యూటీ హెబ్బా పటేల్ గురించి ఎంత చెప్పినా తక్కువే. అందం, అభినయం ఈముద్దుగుమ్మ సొంతం. తన అందంతో ఎప్పుడూ కుర్రకారు మనసు దోచుకునే ఈ చిన్నది, తాజగా డిఫరెంట్ లుక్‌లో దర్శనం ఇచ్చింది. ట్రెడిషనల్ లుక్‌లో సింపుల్‌గా కనిపిస్తూ, ప్రతి ఒక్కరినీ తన వైపుకు లాక్కుంటుంది. మరి మీరు కూడా ఆ ఫొటోస్ పై ఓ లుక్ వేయండి.టాలీవుడ్ గ్లామర్ బ్యూటీ హెబ్బా పటేల్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. అలా ఎలా అనే సినిమాతో తెలుగు చిత్ర పరిశ్రమలోకి అడుగు పె ట్టిన ఈ బ్యూటీ మొదటి సినిమాతోనే తన నటనతో అందరినీ ఆకట్టుకుంది. తన అందంతో ప్రతి ఒక్కరి మనసు దోచేసింది.తర్వాత కుమారి 21 ఎఫ్ సినిమాతో ఎంట్రీ ఇచ్చి కుర్రకారుకు నిద్రలేకుండా చేసింది. అంతే కాకుండా యూత్ కలల రాణిగా మారిపోయింది ఈ బ్యూటీ. అంతలా తన అందంతో మాయచేసింది. ఇక ఈ మూవీ తర్వాత హెబ్బాకు వరసగా ఆఫర్స్ క్యూ కట్టాయి.నాన్న నేను నా బాయ్ ఫ్రెండ్స్, ఎక్కడికి పోతావు చిన్నవాడా, ఈడో రకం, వాడో రకం, ఏంజిల్,24 కిస్సెస్, మిస్టర్ వంటి చాలా సినిమాల్లో నటించి మెప్పించింది ఈ ముద్దుగుమ్మ. కానీ ఈ సినిమాలు ఈ బ్యూ టీకి అంత హైప్ ఇవ్వలేకపో యాయి.తర్వా త నటించిన ఓదెల రైల్వేస్టేషన్ సినిమాతో మరోసారి తెలుగు అభిమానుల మనసు గెలుచుకుంది ఈ ముద్దుగుమ్మ. ఈ మూవీలో ఈ అమ్మడు నటనకు అందరూ ఫిదా అయిపోయారు. ఇక ఎప్పుడూ సోష ల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉండే ఈ బ్యూటీ తాజా తన ఇన్ స్టాలో లేటెస్ట్ ఫొటోస్ షేర్ చేసింది. అందులో సింపుల్ లుక్‌లో చాలా క్యూట్‌గా ఉంది. ప్రస్తుతం ఈ ఫొటోస్ సో షల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి.









# శివకార్తికేయన్ 'మదరాశి' నుంచి 'సెలవిక కన్నమ్మా' రిలీజ్

తమిళ నటుడు శివకార్తికేయన్ నటిస్తున్న తాజా చిత్రం 'మదరాశి' ఈ సినిమాకు దిగ్గజ దర్శకుడు మురుగదాస్ దర్శకత్వం వహిస్తుండగా.. శ్రీ లక్ష్మీ మూవీస్ ఈ చిత్రాన్ని నిర్మిస్తోంది. 'అమరన్' వంటి బ్లాక్ బస్టర్ తర్వాత శివకార్తికేయన్ నుంచి ఈ సినిమా వస్తుండటంతో మూవీపై అభిమానుల్లో భారీ అంచనాలు ఉన్నాయి. ఇక ఈ చిత్రం సెప్టెంబర్ 5, 2025న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. కన్నడ నటి రుక్మిణి కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రానికి అనిరుధ్ రవిచందర్ దర్శకత్వం వహిస్తున్నాడు. తాజాగా ఈ చిత్రం నుంచి మేకర్స్ మొదటి సింగిల్ 'సెలవిక కన్నమ్మా' అనే పాటను విడుదల చేశారు. లవ్ ఫెయిల్యూర్‌గా ఈ పాట ఉండబోతుందని లిరిక్స్ చూస్తే అర్థమవుతుంది.

Printed published and woned by Tarigolpula Lakshmi, mahender ,printers karshak Art Printers, Hyderabad and published by office 2-6-376, Jaipuri colony,Nogole village,Uppal mandal, district Ranga Reddy,Post GSI,500068-Telangana RNI NO.APTEL/2012/46853 . Email ID : Prajaswecha@gmail.com, website, www.Prajaswecha.com cell 9381910611, 79892 89492